Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 91 పేజీలు 8 వెల : 5 మంగళవారం 30 సెప్టెంబర్ 2025






# సరస్వతీ అలంకారంలో కనకదుర్గమ్మ

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు



విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రమైన మూలా నక్షత్రం కావడంతో శ్రీ సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. దుర్గమ్మ వారి దర్శనానికి సాధారణ భక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. భక్తుల కోసం నిర్మిస్తున్న అన్న ప్రసాద భవనం మరో ఆరు నెలలో పూర్తవుతుందని చెప్పారు. సోమవారం ఇంద్రకీలాద్రిపై శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో కొలువు తీరిన శ్రీదుర్గమ్మ వారికి సీఎం చంద్రబాబు నాయుడు దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం దేవాలయం బయట సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. రూ.25 కోట్లతో 1500 మంది భక్తులు భోజనం చేసే విధంగా అన్న ప్రసాద భవనం నిర్మిస్తున్నామన్నారు. రూ. 27 కోట్లతో 3 నెలల్లో ప్రసాదం తయారీ కేంద్ర పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అలాగే రూ.5.5 కోట్లతో ప్రధాన ఆలయం వద్ద పూజా మండపానికి సంబంధించిన నిర్మాణ పనులు చేపట్టామని చంద్రబాబు నాయుడు వివరించారు. సతీసమేతంగా ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. చినరాజగోపురం వద్ద స్థానాచార్యులు శివ ప్రసాద్‌శర్మ సీఎంకు పరివేష్టం కట్టారు.



# స్థానిక ఎన్నికల తర్వాత సాగునీటి సంఘాల ఏర్పాటు

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రాష్ట్రంలో సాగునీటి సంఘాలను ఏర్పాటు చేయనున్నట్లు నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. చెరువులు, కుంటలతోపాటు ప్రాజెక్టుల నిర్వహణను కూడా ఈ సంఘాలకు అప్పగించనున్నట్లు తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాలోచనలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం పలు ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, సలహాదారు అదిత్యనాథ్‌దాస్, ఈఎన్సీలు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.




# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం

వైఎస్ కుటుంబం హిందూవ్యతిరేక వైఖరి

టిటిడిపై షర్మిల వ్యాఖ్యలు దారుణం

మండిపడ్డ ఎపి బిజెపి చీఫ్ మాధవ్




# లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

షరతులతో బెయిల్ ఇచ్చిన ఎసిబి కోర్టు

71 రోజుల తరవాత దక్కిన ఊరట

# ఎన్నికలు ఎప్పుడొచ్చినా భారత రాష్ట్ర సమితిదే విజయం



హైదరాబాద్: 'గల్లీ నుంచి దిల్లీ వరకు ఏ ఎన్నికలైనా గెలిచేది భారత రాష్ట్ర సమితినే.. తెలంగాణలోని సబ్బండవర్గాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారు' అని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు వి.ప్రదీప్‌చౌదరి తన అనుచరులతో కలిసి భారత రాష్ట్ర సమితిలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కారు భరతం పట్టే బ్రహ్మాస్త్రమన్నారు. హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలో హైదరాబాద్‌లో

42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని.. కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజార్టీతో గెలిపించడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు

మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క




# నగరంలో పేదలకు రూ.5కే అల్పాహారం

రెండుచోట్ల ప్రారంభించిన మంత్రి పొన్నం

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ప్రజల కోసం నిలబడిన కాంగ్రెస్ పార్టీని కనిపించకుండా చేయాలని బీఆర్ఎస్ నాయకులు మాపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, కుట్రపూరితంగా కోర్టులకు పంపిస్తున్నారని అన్నారు. అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో

1.05 కోట్ల కుటుంబాలు ఉండగా 96 లక్షల కుటుంబాలకు మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం, బహిరంగ మార్కెట్లో 56 రూపాయలు కిలో ధర పలుకుతున్న సన్నబియ్యాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుంది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణం, స్వయం సహాయక సంఘాల మహిళలకు ప్రతి ఏటా 20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు పంపిణీ చేసి ఐదు సంవత్సరాల్లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తున్నాం అన్నారు.

# లిక్కర్ కేసులో మిథున్ రెడ్డికి బెయిల్

విజయవాడ: లిక్కర్ కేసులో అరెస్ట్ అయ్యి.. రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మిథున్ రెడ్డికి ఏసీబీ కోర్టు బెయిల్ ఇచ్చింది. సోమవారం ఈ కేసులో విచారణ చేసిన ఏసీబీ కోర్టు.. షరులతో బెయిల్ మంజూరు చేసింది. వారంలో రెండు రోజులు ఏసీబీ కోర్టుకు హాజరుకావాలనే కండీషన్ కింద బెయిల్ ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏపీ లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన ఎంపీ మిథున్ రెడ్డి.. 71 రోజులు జైలులో ఉన్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేయటానికి మధ్యంతర బెయిల్ ఇచ్చింది కోర్టు. ఆ తర్వాత ఆయన మళ్లీ జైలుకు వెళ్లారు. లిక్కర్ కేసులో 2025, జూలై 19వ తేదీన విజయవాడలోని సిట్ ఆఫీసుకు విచారణ కోసం వచ్చారు. ఏడు గంటల సుదీర్ఘ విచారణ తర్వాత.. సరైన సమాధాలు చెప్పలేదని.. లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డి పాత్రపై స్పష్టమైన ఆధారాలు ఉన్నాయంటూ అరెస్ట్ చేశారు అధికారులు. అక్కడి నుంచి కోర్టులో హాజరుపరిచి.. ఆ తర్వాత రిమాండ్ కింద రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు అధికారులు. పలుసార్లు బెయిల్ పిటీషన్ డిస్మస్ అయ్యింది. ఛార్జిషీటు ఇంకా దాఖలు చేయకపోవటంతో ఏసీబీ కోర్టు షరతులతో బెయిల్ ఇచ్చింది. మంగళవారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యే అవకాశం ఉంది.

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడు

విశేషాలు తెలుసుకున్నారు. మన సైనికులు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్టులు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3–0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు.

# జగన్ పాలనలో అనేక గుళ్లు ధ్వంసం



న్యూఢిల్లీ: మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత అనేక దేవాలయాలపై దాడులు జరిగాయని ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. తిరుమల తిరుపతి నిధులతో గుళ్ల నిర్మాణం చేస్తే మీకేంటి ఇబ్బందని ఆయన ప్రశ్నించారు. నిధులు ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం టీటీడీలో 434 గదులు కూల్చి రూ. 600 వందల కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. దేవాలయాలను కించ పర్చడంలో దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి కుటుంబం మొదటి నుంచి ఇదే వైఖరి వ్యవహరిస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. జగన్ పరిపాలన జరిగిన అవినీతిపై విచారణ జరుగుతోందని ఆయన చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఏపీ కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి హిందూ మనోభావాలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడారని పీవీఎన్ మాధవ్ ఆరోపించారు. టీటీడీ నిధులతో సుమారు 5 వేల దేవాలయాలు నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటన చేశారని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలు ఆర్ఎస్ఎస్ ఎజెండా అని షర్మిల వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దేవాలయాలపై పరిజ్ఞానం లేకుండా, అవివేకంగా షర్మిల మాట్లాడారని విమర్శించారు. ఆమెకు దేవాలయాల వ్యవస్థపై ఎటువంటి అవగాహన, ఆలోచన లేదని పేర్కొన్నారు. వైఎస్ షర్మిల జీవితంలో ఎప్పుడైనా దేవాలయాలను సందర్శించారా అని మాధవ్ ప్రశ్నించారు. మత ప్రచారాలు స్వయంగా భర్తతో కలిసి చేశారని ఆరోపించారు. మత మార్పిడి చేయాలని పెద్ద ప్రయత్నం చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. టీటీడీపై షర్మిల చేసిన వ్యాఖ్యలపై సోనియాగాంధీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దివంగత మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి గతంలో ఏడుకొండలు మూడు కొండలుగా మార్చాలని జీవో ఇచ్చారని గుర్తు చేశారు. తిరుమల తిరుపతి నిధులు ఎలాంటి దుర్వినియోగం అవ్వడం లేదని స్పష్టం చేశారు. నిధులను ఆలయాల నిర్మాణాలు, ధార్మిక సంస్థల నిర్మాణం, ధూపదీప నైవేద్యం కోసం ఉపయోగించుకుంటున్నారని మాధవ్ వెల్లడించారు.

ఏపీలో కూటమి నేతృత్వంలో మంచి పాలన జరుగుతుందని మాధవ్ తెలిపారు. డీఎస్సీ అభ్యర్థులకు

నియామక పత్రాలు ఇవ్వడం మంచి పరిణామమని పేర్కొన్నారు. అందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు అభినందనలు తెలిపారు. పెట్టుబడులకు మంచి అవకాశంగా అమరావతి ఉందని పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ పనులు నడుస్తున్నాయని వివరించారు. కొత్తగా కొన్ని పోర్టుల నిర్మాణాలు జరుగు తున్నాయని స్పష్టం చేశారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తామంటూ.. పోలీసులను, కాంట్రాక్టులను బెదిరించడం మంచిది కాదని హెచ్చరించారు. జగన్ వైఖరి మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి వైఖరిని అన్నివర్గాల ప్రజలు ఖండించాలని పిలుపునిచ్చారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు





## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

హైదరాబాద్: సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్ంగా కొన్నిచోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా

నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి– అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి– జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

## కొల్హాపూర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ చైర్మన్

తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 29.






నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి సోమవారం టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు దంపతులు టీటీడీ తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్దకు చేరుకున్న చైర్మన్ దంపతులకు ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ దంపతులు పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి అమ్మవారికి సమర్పించి దర్శనం చేసుకున్నారు. అర్చకులు ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీమతి ప్రశాంతి, శ్రీ శాంతా రామ్, శ్రీ జీ.భానుప్రకాష్ రెడ్డి, శ్రీ సౌరబ్ హెచ్ బొర, టిటిడి ఎక్స్ అఫిషియో మెంబర్ శ్రీ డాలర్ దివాకర్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### ఖరీఫ్ సీజన్ లో వేసిన పంటలన్నిటికీ నష్టపరిహారం ఇవ్వాలనీ వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ధర్నా: సి.పి.ఐ, ఏఐకేఎస్

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 29 సోమవారం జిల్లాలో అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, ఖరీఫ్ సీజన్ లో వేసిన అన్ని రకాల పంటలకు నష్టపరిహారాన్ని రైతులకు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి
బిజి.రంగన్న,ఏపీ రైతు బిసంఘం జిల్లా కోశాధికారి కెసి.జబ్బర్ తెలిపారు.
అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుండి సోమప్ప సర్కిల్ మీదుగా పెద్ద ఎత్తున రాస్తారోకో చేపట్టి అనంతరం వ్యవసాయ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. బిఈ ధర్నాకు సిపిఐ మండల కార్యదర్శి రాజీవ్ అధ్యక్షత వహించారు.
ఈ ధర్నానీ ఉద్దేశించి బిభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి కే.సి. జబ్బర్ పాల్గొని మాట్లాడుతూ
ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సకాలంలో వర్షాలు రావడంతో రైతులు జిల్లాలో విస్తారంగా వివిధ రకాల పంటలను లక్షలాది ఎకరాల్లో సాగు చేశారని, పంటలు ఆశాజనకముగా ఉన్న సమయంలో 2 నెలల నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నందున పూర్తిగా ఈ ఖరీఫ్ లో వేసినటువంటి అన్ని రకాల పంటలు దెబ్బతిన్నాయి, ముఖ్యంగా ఉల్లి,మిరప,పత్తి, వేరుశనగ, మొక్కజొన్న,సద్ద, కంది,ఆముదం, తదితర పంటలన్నియు ఎడతెరిపిలేని వర్షాల వల్ల పూర్తిస్థాయిలో పంటలు దెబ్బతిని రైతులు నష్టపోవడం జరిగిందనీ వారు తెలిపారు. గత నాలుగైదు సంవత్సరాల నుండి జిల్లాలో అతివృష్టి,అనావృష్టితో పంటలు పండక,
పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల్లో కూరుకుపోయారనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ సంవత్సరమైనా సరైన పంటలు వచ్చి అప్పులు తీరుతాయని ఆశతో వేలకు వేలు అధిక వడ్డీలకు తెచ్చి సరైన పంటలు వచ్చి అప్పులు తీరుతాయని ఆశించిన తరుణంలో
అతివృష్టితో చేతికొచ్చిన పంటలన్నీ కళ్ళ ఎదుట నాశనమై రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని, జిల్లా స్థాయి రెవిన్యూ, వ్యవసాయ అధికారులు పరిశీలించిన పాపాన పోలేదు.తక్షణమే జిల్లా ప్రజా ప్రతినిధులు ఎంపీ,ఎమ్మెల్యేలు, అధికార యంత్రాంగం, క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు ఉల్లి టమోటా,మిరప పత్తి పంటలకు ఎకరాకు 50 వేల రూపాయలు, మిగతా పంటలకు 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం రైతులకు ఇవ్వాలని,
అదేవిధంగా బ్యాంకుల్లో రైతులు తీసుకున్నటువంటి అన్ని రకాల రైతు రుణాలు మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఅనంతరం సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ కు ఇవ్వడం జరిగింది.

## హనుమంత వాహనంపై కోదండ రాముని అలంకారంలో శ్రీ మలయప్పస్వామి

తిరుమల ,ఉత్తేజిత ప్రతినిధి, సెప్టెంబర్ 29.



శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**హనుమంత వాహనం భగవత్ భక్తి ప్రాప్తి**

హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ మురళి కృష్ణ,
ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానంలో దసరా మహోత్సవాలు

ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)



సెప్టెంబర్ 29వ తేదీన మల్లికార్జున స్వామి వారి శ్రీశైల దేవస్థానంలోదసరా మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజైన ఈ రోజు ఉదయం అమ్మవారికి ప్రాతకాల పూజలు, విశేషకుంకుమార్చనలు, నవావరణార్చనలు, జపానుష్ఠానాలు, పారాయణలు, సూర్య నమస్కారములు, చండీహోమం, పంచాక్షరి, భ్రామరి, బాలా జపానుష్ఠానములు, చండీపారాయణ, చతుర్వేద పారాయణలు, కుమారీపూజలు జరిపించబడ్డాయి.
అదేవిధంగా రుద్రహోమం, రుద్రయాగాంగ జపములు, రుద్ర పారాయణలు జరిపించబడ్డాయి.
అదేవిధంగా ఈ సాయంకాలం జపములు, పారాయణలు, నవావరణర్చన, కుంకుమార్చన, చండీ హోమం జరిపించబడుతాయి.
ఈ రోజు రాత్రి 9.00గంటల నుండి కాళరాత్రిపూజ, అమ్మవారి ఆస్థాన సేవ, సువాసినీపూజలు జరుగనున్నాయి.

**కుమారీ పూజ**

దసరామహోత్సవాలలో భాగంగా ప్రతీరోజు కుమారీ పూజలు నిర్వహించడం జరుగుతోంది.
ఈ కుమారిపూజలో రెండుసంవత్సరాల నుంచి పదిసంవత్సరాల వయస్సు ఉన్న బాలికలను పూలు, పండ్లు, నూతన వస్త్రాలను సమర్పించి పూజించడం జరుగుతోంది. కుమారిపూజ నవరాత్రి ఉత్సవారిలో ఒక ముఖ్యమైన సంప్రదాయం

**మహాగౌరి అలంకారం**

నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారాలలో భాగంగా ఈ రోజు శ్రీ అమ్మవారి ఉత్సవమూర్తిని మహాగౌరి స్వరూపంలో అలంకరింపజేయడం జరుగుతుంది. నవదుర్గ స్వరూపాలలో ఎనిమిదవ రూపం ఈ మహాగౌరి.
దసరా మహోత్సవాలలో ఎనిమిదవ రోజున ఈ స్వరూపాన్ని పూజిస్తారు.
నవదుర్గలలో మహాగౌరి రూపం అత్యంత శాంతమూర్తిగా చెప్పబడుతోంది. ఈ దేవి తెల్లని వస్త్రాలను ధరించి, చతుర్భుజాలను కలిగి ఉంటుంది. కుడివైపు పైభుజంలో త్రిశూలాన్ని, క్రింది భుజంలో అభయ హస్తాన్ని, ఎడమవైపు పై భుజంలో వరముద్రను, క్రింది భుజంలో డమరుకాన్ని కలిగి ఉంటుంది. మహాగౌరి తన పార్వతిరూపంలో పరమశివుని భర్తగా పొందేందుకు కఠోర తపస్సు చేయసాగింది.
ఈ తపస్సు కారణంగా ఈమె శరీరమంతా నల్లబడింది. ఆ తపస్సుకు ప్రసన్నుడైన పరమశివుడు ఈమె శరీరంపై గంగాజలాన్ని చిలకరించాడు. అప్పుడు ఆ దేవి తేజోవంతమైన గౌరవర్ణంతో అలరారింది. అందుకే ఈ దేవి మహాగౌరిగా పిలువబడింది. దసరా మహోత్సవాల ఎనిమిదవ రోజున ఈ దేవిని పూజిస్తారు.
ఈ దేవిని పూజించడం వలన సకల పాపాలు నశిస్తాయని, కష్టాలు తొలగిపోతాయని చెప్పబడుతోంది.

**నంది వాహనసేవ**

ఈ ఉత్సవాలలో శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా ఈ రోజు నందివాహనసేవ జరిపించబడుతుంది. ఈ వాహనసేవలో శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి, నందివాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడుతాయి.

## ఎమ్మిగనూరు మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సెల్ గా ఎమ్. కె. గురు రాజారావు ఎన్నిక



ఎమ్మిగనూరు:- ఎమ్మిగనూరు మున్సిపాలిటీ న్యాయ సలహాదారుగా సీనియర్ న్యాయవాది ఎమ్. కె. గురు రాజారావును నియమిస్తూ మున్సిపల్ చైర్మన్ రఘునాథ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరి పదవీకాలం మూడేళ్ళు. గతంలోనూ న్యాయ సలహాదారుగా పనిచేసిన ఎమ్. కె. గురు రాజారావు, లోక్ అదాలత్ లో మున్సిపాలిటి తరఫున వేల రూపాయలు మున్సిపాలిటీకి జమ కావడానికి కృషి చేశారు. ఎంపిక ప్రక్రియ 06.08.2025వ తేదీ 1163/2019/1 ద్వారా దరఖాస్తులను ఆహ్వానించగా ముగ్గురు న్యాయవాదులు: ఎం.కె. గురురాజారావు, ఎస్.జి. గురు ప్రసాద్ మరియు ఎం.జి. నర్సారెడ్డి లు దరఖాస్తులు చేసుకోగా, మున్సిపల్ కౌన్సిలర్లు తమ,తమసిఫార్సులను చైర్మన్‌కు సమర్పించారు, దీని ఫలితంగా ఎం.కె. గురురాజారావుకు అనుకూలంగా తీర్మానం చేయబడింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "31.08.2028 వరకు వరుసగా 3వసారి ఎమ్మిగనూరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సెల్‌గా ఎన్నికవడం నాకు గౌరవంగా ఉంది" అని తన కృతజ్ఞతను వ్యక్తం చేస్తూ, నాపై నమ్మకం ఉంచినందుకు నాయకులకు మరియు మున్సిపల్ కౌన్సిలర్లకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ మద్దతు మరియు ప్రోత్సాహమే ఈ గౌరవానికి చోదక శక్తి. ఈ కార్యాలయం యొక్క విలువలను నిలబెట్టడానికి అంకితభావం, సమగ్రత మరియు నిబద్ధతతో నా విధులను నిర్వర్తించడం కొనసాగిస్తానని నేను మీకు హామీ ఇస్తున్నాను." అని అన్నారు.

## ప్రతి దరఖాస్తును పరిష్కరిస్తాం: తహసిల్దార్ వెంకటలక్ష్మి

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 29



ప్రజా సమస్యల పరిష్కార వేదిక లోని ప్రతి దరఖాస్తును నిర్ణిత సమయంలో నాణ్యతగా పరిష్కరిస్తామని తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. సోమవారం సి.బెళగల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నాలుగు దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. సంగాల గ్రామానికి చెందిన బెస్త శివకుమార్ , కొత్తకోట గ్రామానికి చెందిన కురువ భాస్కర్, ఇనగండ్ల గ్రామానికి చెందిన బోయ బడేసావ్ తమ పొలాలు రీ సర్వే చేయాలని దరఖాస్తులు వచ్చాయని, అలాగే కంబదహాల్ గ్రామానికి చెందిన కురువ శేఖర్ తమ పొలానికి దారి కోసం దరఖాస్తు చేసుకున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి, ఏపీఓ రామన్న, ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా భాను తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలలో వెలుగులు నింపుతున్న P-4 కార్యక్రమం

### రాస్ వారి ఆధ్వర్యంలో బంగారు కుటుంబం ద్వారా నూతన సిఎన్జి ఆటోను బాధితునికి అందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,సెప్టెంబర్,29

తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కరకంబాడి పంచాయతీలోని చైతన్యపురము నందు పి.సతీష్ మరియు కుటుంబ సభ్యులు నివసిస్తూ వృత్తి రీత్యా డ్రైవర్ గా పనిచేస్తున్న సమయంలో అతని రెండు కాళ్లు, రెండు చేతులు తీవ్రంగా పక్షవాతం సమస్య రావడంతో ఆసుపత్రికి సుమారు 20 లక్షల రూపాయలు వరకు ఖర్చు పెట్టడం జరిగిందని, జీవనం సాగించడానికి వీలు లేని పరిస్థితులలో జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగిందని, తమను ఆర్థికంగా ఆదుకోవాలని కుటుంబసభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ గారిని కలవడం జరిగిందన్నారు. కలెక్టర్ గారు స్పందించి డిఆర్డిఏ పిడి శ్రీ శోభన్ బాబుతో మాట్లాడి, వారు రాస్ స్వచ్ఛంద సంస్థను సంప్రదించి ఆర్థిక చేయూత అందించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న బంగారు కుటుంబం దత్తత కార్యక్రమంలో భాగంగా నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో కొత్తగా చేపట్టిన బంగారు కుటుంబాల క్రింద కలెక్టర్ గారి సూచనల మేరకు వారి దంపతులకు రాస్ సంస్థ ద్వారా కొత్త ఆటో వాహనమును 29.09.2025 నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక, కలెక్టరేట్ ఆవరణం నందు జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్, రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్ వెంకటరత్నం మరియు డిఆర్డిఏ పిడి శోభన్ బాబు గారి చేతుల మీదుగా సతీష్ కుటుంబ సభ్యులకు నూతన సిఎన్జి ఆటో తాళాలను అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడతూ సతీష్ ఆర్థిక పరిస్థితిని గమనించి వారికి ఆర్థిక సహాయం చేయాలనే ధృక్పదంతో రాస్ వారి సహాయ సహకారాలతో సతీష్ కుటుంబానికి జీవనోపాధి కల్పించుటకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, కావున ఇకమీదట ఎలాంటి రుణాలు చేయకుండా ఈ అటో ద్వారా ఆర్థికంగా పరంగా మెరుగుపడి మీ కుటుంబాన్ని, పిల్లలను బాగా చదివించి వారికి మంచి భవిష్యత్ కలిగించేలా నడుచుకోవాలని సతీష్ కు తెలిపారు. అనంతరం రాస్ సంస్థ నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల సంచాలకులు వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిని జిల్లాగా ఏర్పాటు చేయాలని ఆదోని జిల్లా సాధన సమితి

### ఈ సందర్భంగా ఆదోని జిల్లా సాధన సమితి నాయకుల ఆధ్వర్యంలో ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలని

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి




ఎమ్మిగనూరు సెప్టెంబర్ 29 సోమవారం వైయస్సార్ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వయా ఎమ్మిగనూరు మండల తాసిల్దార్ ఆఫీస్ వరకు ధర్నా చేస్తూ తదనంతరం ఆదోని జిల్లా సాధన సమితి నాయకులు కామాలే గణేష్ గారి నాయకత్వంలో ఆదోని సాధన సమితి నాయకులు కోదండ, వాల్మీకి దస్తగిరి మాల నరసన్న పందికోన ఈరన్న, టీచర్ నాగన్న, హరే కృష్ణ, రుక్మాన్ భాష, అనీఫ్, బీసీ బతకన్న, స్వామి దాస్, ముగితి ప్రతాప్, సత్తన్న వీరందరూ కలిసి ఎమ్మిగనూరు మండల డిప్యూటీ తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.. ఈ సందర్భంగా వీరందరూ మాట్లాడుతూ... పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష ఆదోని జిల్లాగా ఏర్పాటు చేయాలి... శతాబ్ద కాలంగా అభివృద్ధికి నోచుకోని రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాలకు బలి అయిన ప్రాంతం పశ్చిమ ప్రాంతం అని చెప్పవచ్చు.మరి ముఖ్యంగా ఈ ప్రాంతంలో కనీస ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అయిన విద్య వైద్యము ఉపాధి లేక ఈ ప్రాంతా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి పశ్చిమ ప్రాంత ప్రజలపై రాజకీయ నాయకులు వివక్షతను వీడి ఆదోని జిల్లా గురించి ఈ పశ్చిమ ప్రాంత నియోజకవర్గంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క గౌరవ శాసనసభ్యులు అందరూ కూడా అసెంబ్లీలో గలమెత్తి ఆదోని జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆదోని జిల్లా ఏర్పడకపోతే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరియు 2029 సార్వత్రిక ఎన్నికల్లో నాయకులకు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదోని జిల్లా సాధన సమితి సంబంధించిన వివిధ సామాజిక వర్గానికి చెందిన పెద్దలు నాయకులు పాల్గొనడం జరిగింది.

**జై ఆదోని.... జై జై ఆదోని**

ఉత్తేజిత దినపత్రిక

## ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 29 సోమవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో బాగంగా పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాచాని మహేష్ గారి ఆధ్వర్యంలో 5వ వార్డు నందు పేద మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" 99% వస్తువులు మరియు సేవా పన్ను రహితంగా ఉన్నాయని, ప్రతి కుటుంబానికి రూ. 15 వేలు ఆదా అవుతుంది. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా తగ్గిన రేట్లని, వస్తోన్న లాభాలను ప్రజలకు వివరించి, అవగాహన కల్పించారు. ఈ కూటమి ప్రభుత్వం డబల్ ఇంజన్ ప్రభుత్వమని ప్రజలకు తెలియజేస్తున్న పట్టణ టీడీపీ కమిటీ సభ్యులు దామ నరసింహ్మలు, మహీంద్ర, విజయలక్ష్మి, అబ్దుల్, ఇన్ చార్జ్ రంగస్వామి గౌడ్, మిన్నప్ప, వార్డు అధ్యక్షుడు వై. ఈరన్న, ప్రదాన కార్యదర్శి నాగుర్ బాషా, సాదీక్, ఉస్మాన్, నాగరాజు, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.లిబి

## భారీ వర్షం కు పూర్తిగా ఉపాధి లేకుండా

ఆధ్వర్యంలో చేనేత కుటుంబాలను పరిశీలించడమైనది 26 27 తేదీల్లో కురిసిన భారీ వర్షం కు పూర్తిగా ఉపాధి లేకుండా పస్తులతో ఉన్నటువంటి చేనేత కార్మికులను సంఘం ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగింది

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు సెప్టెంబర్ 29 సోమవారం ఈ సందర్భంగా ఏపీ చేనేత కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి బికాలప్ప అధ్యక్షులు ఉపాధ్యక్షులు కే లక్ష్మన్న కే కృష్ణ సిఐటియు మండల కార్యదర్శి బి రాముడు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ సురేష్ వీరి ఆధ్వర్యంలో చేనేత కుటుంబాలను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ రెండు మూడు రోజులు పాటు కురిసిన భారీ వర్షాలకు నల్లరేగడి స్థలంలో ఉన్న శివన్న ప్రాంతంలో దాదాపు 450 మంది చేనేత కార్మికుల కుటుంబాలు ఆరు రోజులు పాటు భారీ వర్షాల వల్ల మగ్గంలోకి వర్షపు నీరు నిరంతరం వస్తున్నాయని వీటిని తీసేయడానికి మోటార్లు పెట్టి బయటకు పంపాల్సిన అవసరం వచ్చిందని ముడి సరుకు పట్టుచీరలు జెర్రీ నూలు దారము మొట్టమొ దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం పరిచారు ప్రకృతి వైపరీత్యాల సంక్షేమ పథకం కింద చేనేత కార్మిక కుటుంబాలను స్థానిక ఎమ్మార్వో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షించి చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా చేనేత ఏ డి హెచ్ ఆఫీసు బృందం అధికారులు చేనేత కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఏపీ చేనేత కార్మిక సంఘం సిఐటియు డివైఎఫ్ఐ సంఘాలు ప్రభుత్వాన్ని కోరినాయి

## డిజిటల్ బుక్కుతో కార్యకర్తలకు భరోసా



: బేతంచర్ల ఉత్తేజిత ప్రతినిధి

పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయం నందు సోమవారం ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మురళి కృష్ణ,వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కాజా, మురుజవాలి,మండల పట్టణ కరీంనగర్లు పిట్టల జాకీర్ హుస్సేన్,తిరుమలేశ్వర్ రెడ్డి,లు డిజిటల్ బుక్ పోస్టర్ను ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలపై దాడులు చేసిన వారి వివరాలను డిజిటల్ బుక్ లో నమో చేయాలని సూచించారు.వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే బుక్ లో పేర్లు నమోదు అయిన వారిని వదిలిపెట్టబోమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కోడె వెంకటేశ్వర్లు,మురళీధర్ రెడ్డి,వెంకీ రెడ్డి ఎద్దులన్న, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

సి.బెళగల్ ఉత్తేజితన్యూస్ సెప్టెంబర్ 29



సి.బెళగల్ మండలంలో దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సి.బెళగల్ కొత్త బస్టాండ్ ఆవరణంలోని ఈశ్వరాలయం, పాత బస్టాండ్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో కొలువైన అమ్మవారు చదువుల తల్లి సర్వేశ్వరి సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. పూజారి సుదర్శణమాచార్యులు సరస్వతి దేవి ఆశీస్సులు విద్యార్థులపై ఉండి వారు విజ్ఞాన,ప్రగతి మరియు తెలివితేటలతో విద్యాబుద్ధి సంపన్నులుగా ఎదగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలకల్ కొత్త బస్టాండ్, సంత బజార్ ఆవరణంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## జై కిసాన్ పార్కులో లోక్ కళ్యాణ్ మేళ 2.0





ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు సెప్టెంబర్ 29 :



నందికొట్కూరు మున్సిపాలిటీ పరిధిలో జై కిసాన్ పార్కులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ నిధి - కేంద్రం లోక కళ్యాణం 2.0 లో భాగముగా లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమం సోమవారం మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలోని జై కిసాన్ పార్క్ నందు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, మరియు స్ బి ఐ, మరియు ఏ డి బి, బ్రాంచ్ ఫిల్ ఆఫీసర్ కళ్యాణి, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ షకీలా భాను, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ,
కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన - 2.0 లోక కళ్యాణ్ పథకము ద్వారా వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారాలు చేసుకోను వారికి - కేంద్రం లోక్ కళ్యాణ్ లబ్దిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు ఈ పథకము ద్వారా రూ.15 వేల నుండి రూ.50 వేల వరకు బ్యాంకు ద్వార ఋణాలు ఇవ్వడము జరుగుతుంది. మొదటి విడత మునుపు ఉన్న రూ.10 వేల నుండి రూ.15 వేలు, రెండవ విడత రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు మరియు మూడవ విడత రూ.50 వేల వరకు పెంచడం జరిగినదని లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమం నందు తెలియచేశారు. నందికొట్కూరు పట్టణ ప్రాంతాల్లో చిరు. వ్యాపారులకు కేంద్రం లోక కల్యాణ్ మేళా పేరిట నేటి నుంచి రుణాల పంపిణీ ప్రక్రియకు శ్రీకారం చుట్టను న్నారు.రానున్నరోజుల్లో నేరుగా క్రెడిట్ కార్డు లూ ఇవ్వనున్నారు.

వీధి విక్రయదారుల కు ఉచిత వైద్య శిబిరము కూడా ఏర్పాటు చేయడమైనది అని అన్నారు. ఈ అని అన్నారుఈ కార్యక్రమంలో ప్రమీల సి ఎం ఎం మరియు అర్చన, జయంతి కమ్యూనిటీ ఆర్గనైజర్ లు, మెడికల్ సూపర్ వైజర్ కొతురమ్మ, ఏ న్ ఎం లు, ఆశా వర్కర్ లు పాల్గొనడం జరిగినది.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ సెప్టెంబర్ 29



సి.బెలగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగుదేశం సీనియర్ నాయకులు పోలకల్ అమర్నాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు.కోడుమూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు పోలకల్ గ్రామంలోని డీలర్లు నాగమద్దిలేటి,ఎల్లెష్ బాబు, మల్లెపోగు తిక్కన్న రేషన్ దుకాణాల వద్ద కొత్త స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీఆర్వో తిమ్మన్న మాట్లాడుతూ స్మార్ట్ డిజిటల్ కార్డు లోని కార్డుదారుల పేరు, కార్డు నెంబర్, రేషన్ షాప్ నంబర్ మరియు ఫోటోతో పాటు క్యూఆర్ కోడ్ ఉంటుందని, లబ్ధిదారులు కార్డు పై ముద్రించిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసినచో కుటుంబ సభ్యుల పేర్లు, లింగం, వయస్సు, సంబంధం, ఈ కేవైసీ స్థితి, రేషన్ తీసుకున్న సరుకుల వివరాలు తెలుస్తాయన్నారు. రేషన్ షాపులలో కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ ఈపాస్ పరికరంల ద్వారా డిజిటల్ కార్డును ఉపయోగించి సరుకులను సులభంగా పొందవచ్చు అన్నారు.

## విద్యుత్ రంగంలో తొలిసారి ట్రూ డౌన్

**ప్రజలకు తగ్గనున్న రూ.వెయ్యి కోట్ల భారం**

**జీఎస్టీ 2.0తో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్ల ఆదా**

**అక్టోబరు 19 వరకు 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్'**

**60 వేల సమావేశాలతో 1.60 కోట్ల కుటుంబాల్ని కలవండి**

**ప్రజలకు జరిగిన మేలు వివరించండి**

**తెదేపా నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు**



అమరావతి: సంస్కరణలు, వ్యవస్థల సమర్థ నిర్వహణతో ప్రజలకు మేలు జరుగుతుందనడానికి జీఎస్టీ సంస్కరణలు, తక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు అంశాలే ప్రత్యక్ష ఉదాహరణలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. గతంలో ఎప్పుడూ ట్రూ అప్ ప్రతిపాదనలే ఉండేవని.. కానీ తొలిసారి ట్రూ డౌన్ వచ్చేలా చేశామని ఆయన అన్నారు. సమర్థత, అనుభవాలతోనే ఇది సాకారమైందని పేర్కొన్నారు. 'వైకాపా ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నాశనం చేసింది. ఎక్కువ ధరకు కొనడంతో ప్రజలపై భారం పడింది. కూటమి ప్రభుత్వం రాగానే విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టాం. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల్ని ముందుగానే సమీక్షించుకొని తక్కువ ధరకు కొనుగోళ్లు చేపట్టాం. దీంతో దాదాపు రూ.వెయ్యి కోట్లు ఆదా అయ్యి ప్రజలపై భారం తగ్గింది' అని తెలిపారు. తెదేపా ఎమ్మెల్యేలు, ఎంపీలు, నేతలతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.


యోగాంధ్రను మించి విజయవంతం చేయాలి

జీఎస్టీ సంస్కరణలతో పేద, మధ్య తరగతి ప్రజలకు కలిగే మేలును వివరిస్తూ అక్టోబరు 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' కార్యక్రమం నిర్వహించాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

ఈ మేరకు కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. 60 వేల సమావేశాలు నిర్వహించి 1.60 కోట్ల కుటుంబాలను కలవాలని సూచించారు. జీఎస్టీ 2.0తో రాష్ట్ర ప్రజలకు రూ.8 వేల కోట్లు ఆదా అవుతుందని వివరించారు. ప్రభుత్వాదాయం తగ్గినా, ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' తరహాలోనే 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' కార్యక్రమం చేపట్టాలని, 'యోగాంధ్ర'ను మించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. "జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతనాధ్యాయం. ఇప్పటికే పారిశ్రామిక, ఆటోమొబైల్, ఫార్మారంగాల్లో వీటి ప్రభావం కనిపిస్తోంది. ద్విచక్ర వాహనాలు, ఏసీలు, కార్ల ధరలు తగ్గాయి" అని తెలిపారు.

**సభకు రారు... మండలిలో నాటకాలు**

ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడాన్నే వైకాపా పనిగా పెట్టుకుందని చంద్రబాబు దుయ్యబట్టారు. "ఆధారాలు లేకుండా తప్పుడు పోస్టులు పెడుతున్నారు. వైకాపా నేతలు అసెంబ్లీకి రారు. కానీ మండలిలో మాత్రం డ్రామాలాడతారు. వీళ్ల దుష్ప్రచారాలు, డ్రామాలనూ ప్రజలకు వివరించాలి.



## డ్వాక్రా మహిళలకు తీపికబురు

అమరావతి: డ్వాక్రా మహిళలకు వెన్నుదన్నుగా నిలిచేలా కూటమి ప్రభుత్వం త్వరలో రెండు కొత్త పథకాలకు శ్రీకారం చుట్టనుంది. వారి పిల్లల చదువుకు అండగా నిలిచేందుకు 'ఎన్టీఆర్ విద్యాలక్ష్మి', ఆడబిడ్డల వివాహాలకు చేయూతనిచ్చేలా 'ఎన్టీఆర్ కల్యాణలక్ష్మి' పథకాలను అమల్లోకి తీసుకురానుంది. ఈ రెండు పథకాల కింద గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ (సెర్ప్) పరిధిలోని స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.లక్ష వరకు పావలా వడ్డీకి రుణంగా ఇస్తారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు వీటికి ఆమోదముద్ర వేశారు. గత వారంలోనే ఈ పథకాల్ని ప్రారంభించాల్సి ఉండగా, అనివార్య కారణాలతో వాయిదా పడింది. మరో పది రోజుల్లో అమల్లోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## చెరువులను చెరబడితే తాట తీస్తాం

హైదరాబాద్ విద్యానగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో చెరువులను ఎవరు చెరబట్టినా తాట తీస్తామంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే భావితరాల కోసం, ప్రభుత్వ ఆస్తుల సంరక్షణ కోసం హైడ్రాను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్నానని ఆయన గుర్తు చేశారు. విమర్శలు, ఆరోపణలను ఎదుర్కొని పని చేయడం వల్లే 35 ఏళ్ల క్రితం కనుమరుగైన బతుకమ్మకుంటను మళ్లీ బతికించుకున్నామని తెలిపారు.

నగరవ్యాప్తంగా హైడ్రా

కమిషనర్ రంగనాథ్ మొదటి దశలో చేపట్టిన ఆరు చెరువుల పునరుద్ధరణ కార్యక్రమంలో బతుకమ్మకుంట ప్రధానమైనది. ఐదు ఎకరాల విస్తీర్ణంలో తీర్చిదిద్దిన ఈ తటాకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం పునః ప్రారంభించారు. స్థానిక నేతలతో కలిసి గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 'హైడ్రా' పాటను ఆవిష్కరించి అక్కడే ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. అంతకుముందు స్థానిక భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ రాజకీయాలకు అతీతంగా మాట్లాడుతున్నానంటూ.. సీఎం చేపట్టిన కార్యక్రమాన్ని ప్రశంసించారు. హైడ్రా వల్ల హైదరాబాద్‌కు మేలు జరుగుతోందని కితాబిచ్చారు. 'నా నియోజకవర్గం పరిధిలో మూసీ నది అభివృద్ధికి సహకరిస్తా. ఇళ్లు కోల్పోయే పేదలకు స్థానిక పోలీసు భూముల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వాలి.

# న్యూయార్క్‌ను మరిపించే నగరం కడతా



నాకు సంబంధం ఉంది. మీ తాతల నాటి ఆస్తులు గుంజుకునే ఆలోచన నాకు లేదు. బాధితులకు పూర్తిగా న్యాయం చేసిన తర్వాతే భూములు తీసుకుని ముందుకు వెళ్తాం. డిసెంబర్‌లో యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించుకోబోతున్నాం. ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి పనులను ఇక్కడి నుంచే పర్యవేక్షిస్తాం. ఇకపై సచివాలయంలో కాకుండా ఫ్యూచర్‌సిటీ ఆఫీసులో కూర్చుంటా. నెలకు మూడుసార్లు ఇక్కడే ఉంటా. ఏ అభివృద్ధి కార్యక్రమమైనా ఇకపై ఇక్కడి నుంచే చేపడుతా. నాతోపాటు ఉపముఖ్య మంత్రి భట్టి కూడా నెలకు నాలుగుసార్లు ఇక్కడికి వస్తారు. ఆయన కూడా తన కార్యకలాపాలను ఇక్కడి నుంచే కొనసాగిస్తారు. సింగరేణి సంస్థ కోసం 10 ఎకరాలు కేటా యించి, 2026 డిసెంబర్‌లోగా ఆఫీసును ప్రారంభించాల్సిందిగా కోరుతున్నా. ఫ్యూచర్‌సిటీలో ఓవర్‌హెడ్ విద్యుత్ లైన్లు కూడా తొలగించి, యూజీ కేబుల్స్ వేయబోతున్నాం. ఈ ఫ్యూచర్‌సిటీలో ఫార్చ్యూన్ 500 జాబితాలోని కంపెనీలు ఉండాలని కోరుకుంటున్నా. ఇప్పటివరకు నగరంలో 85 వరకే ఉన్నాయి. రాబోయే పదేళ్లలో ప్రతి కంపెనీ ఇక్కడ పెట్టుబడి పెట్టే విధంగా తీర్చిదిద్దుతున్నాం'అని వివరించారు.

**భావితరాల కోసమే మా తపన**

భావితరాల బంగారు భవిష్యత్తు కోసమే తమ ప్రభుత్వం కష్టపడుతోందని సీఎం రేవంత్ తెలిపారు. 'ఈరోజు కూడా భారీ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. కానీ మంచి సంకల్పంతో చేపట్టిన నవ్య.. భవ్య.. భారత్ ఫ్యూచర్ సిటీకి శంకుస్థాపన కోసం వరుణుడ కూడా సహకరించాడు. రేవంత్‌రెడ్డికి భూములున్నాయని చెప్తున్నారు. ఆయన కోస మే నగరం కడుతున్నారని ఆరోపిస్తున్నారు. నాకు భూమి ఉంటే భూమి మీదే ఉంటుంది. రహస్యంగా దాచుకోవడానికి నా దగ్గరేమీ లేదు. నేను నాగురించో.. నా సహచర మంత్రుల గురించో ఆలోచన చేయడం లేదు. మేమంతా రేపటి తరాల కోసమే ఆలోచన చేస్తున్నాం'అని సీఎం పేర్కొన్నారు.

**న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు చెప్పుకునేలా చేస్తా**

'కుతుబ్‌షాహీలు, నిజాంలు పునాదులు వేసిన హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలు నేడు ఎంతో అభివృద్ధి చెందాయి. నాడు చంద్రబాబు, వైఎస్సార్ మాకెందుకు అనుకుని ఉంటే..ఇవాళ హైటెక్‌సిటీ, ఔటర్‌రింగ్‌రోడ్డు, శంషాబాద్ ఎయిర్‌పోర్టు వచ్చేవి కాదు. నాటి నాయకుల ఆలోచన వల్లే ఫార్మా, ఐటీ రంగంలో ప్రపంచంతో పోటీపడుతున్నాం. సిలికాన్ వ్యాలీలో మన పిల్లలు గొప్ప స్థానాల్లో ఉన్నారు. గతకాలపు నేతల నుంచి మంచిని నేర్చుకుని భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి. భవిష్యత్తు తరాల కోసమే భారత్ ఫ్యూచర్ సిటీ. న్యూయార్క్, టోక్యో, సింగపూర్, దుబాయ్ తరహాలో ఫ్యూచర్‌సిటీ గురించి గొప్పగా చెప్పుకునేలా తీర్చిదిద్దుతాం. నాకు పదేళు అవకాశం ఇవ్వండి. న్యూయార్క్‌లో ఉన్నవాళ్లు కూడా ఫ్యూచర్ సిటీ గురించి చెప్పుకునేలా అభివృద్ధి చేస్తాం'అని సీఎం తెలిపారు.

గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

**చెన్నై, బెంగళూరుకు బుల్లెట్ రైళ్లు.. బందర్‌కు రోడ్డు**

ఫ్యూచర్‌సిటీకి తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, ఇతర నగరాలకు రవాణా సౌకర్యం, అంతర్జాతీయ విమానాశ్ర యం వంటి మౌలిక సదుపాయాలు ఉన్నాయని సీఎం తెలిపారు. 'ఫ్యూచర్ సిటీ నుంచి శ్రీశైలం వరకు 100 మీటర్ల రోడ్డు వేస్తున్నాం. ఇటు ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు వరకు రోడ్డు, బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నాం. దక్షిణ భారతదేశంలో నౌకాశ్రయం లేని రాష్ట్రం తెలంగాణ మాత్ర మే. ఈ కొరతను తీర్చేందుకు మచిలీపట్నం వరకు రోడ్డు వేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై వరకు బుల్లెట్ ట్రైన్‌కు కేంద్రం అనుమతించింది'అని చెప్పారు. రైతులు నాయకుల ఉచ్చులో చిక్కుకుని నష్టపోవద్దని సూచించారు. బాధిత రైతులతో మాట్లాడి సమస్య లేకుండా చూడాలని కలెక్టర్, టీజీఐఐసీ అధికారులను ఆదేశించారు. 'అందరికీ న్యాయం చేస్తా. కోర్టు బయట కూర్చొని నష్టాన్ని పూడ్చుకుందాం'అని సూచించారు.

**భవిష్యత్తు అంతా ఇక్కడే**

దేశ భవిష్యత్తు అంతా ఫ్యూచర్ సిటీ చుట్టే తిరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దేశంలో ఏ నగరానికి లేని రేడియల్ రోడ్లు, సర్వీసు రోడ్లు, మెట్రో సౌకర్యం దీనికి ఉన్నాయని చెప్పారు. భవిష్యత్తులో ఈ సిటీ ప్రపంచానికే తలమానికం అవుతుందన్నారు. ఈ ప్రాంత వాసులకు అత్యాధునిక వైద్యశాలలు, కాలేజీలు, వర్సిటీలు, పరిశ్రమలు అందుబాటులోకి రాబోతున్నాయని తెలిపారు. సింగరేణి గ్లోబల్ కార్పొరేషన్ ఆఫీసు నిర్మాణాన్ని ఏడాదిలోపే పూర్తి చేస్తామని వెల్లడించారు. కొత్త యుగానికి కొత్త బాటలు వేయాలనే ఆలోచనతో ప్రణాళికాబద్ధమైన ఫ్యూచర్‌సిటీకి శంకుస్థాపన చేసినట్లు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. చండీగఢ్ కంటే పది రెట్లు భిన్నంగా ఫ్యూచర్‌సిటీ రాబోతోందని చెప్పారు. సిటీ నిర్మాణం, అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి భాగస్వామ్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.




# ఆసియా కప్ ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించిన భారత్

ఇంటర్నెట్ డెస్క్: ఆసియా కప్ ఫైనల్ లో దాయాది జట్టు పాకిస్థాన్‌పై భారత్ మరుపురాని విజయం సాధించింది. 41 ఏళ్ల ఆసియా కప్ టోర్నీ చరిత్రలోనే తొలిసారి ఫైనల్‌లో తలపడ్డ ఇరుజట్లలో.. టీమ్‌ఇండియాదే ఆధిపత్యం. నరాలు తెగే ఉత్కంఠ పోరులో.. భారత్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. తిలక్ వర్మ (69లి) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో భారత్ ఖాతాలో తొమ్మిదో ఆసియా కప్ టైటిల్ చేరింది. అయితే మ్యాచ్ అనంతరం భారత జట్టు షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ట్రోఫీని తీసుకునేందుకు భారత ఆటగాళ్లు నిరాకరించారు. పాక్ మంత్రి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఉన్న మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా ఇస్తుండడమే ఇందుకు కారణం. ట్రోఫీ, మెడల్స్ తీసుకోకుండానే టీమ్‌ఇండియా ఆటగాళ్లు డగౌట్‌కు చేరుకున్నారు. భారత్ ట్రోఫీని నిరాకరించినట్లు ప్రెసెంటేటర్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో గ్రౌండ్‌కు తీసుకొచ్చిన ట్రోఫీని వెనక్కి తీసుకెళ్లారు. భారత ఆటగాళ్లు ట్రోఫీ లేకుండానే ఆనందంతో పరవశించారు. ఇక ట్రోఫీ గెలిచిన భారత్‌కు రూ. 21 కోట్ల ప్రైజ్ మనీ దక్కింది. ఆటగాళ్లు, సిబ్బందికి ఈ డబ్బులు దక్కనున్నాయి.

ట్రోఫీని గ్రౌండ్ నుంచి వెనక్కి తీసుకెళుతున్న సిబ్బంది

ఈ విజయంతో దేశమొత్తం సంబరాల్లో మునిగి ఉంటుందని సూర్య పేర్కొన్నారు. ఆసియా కప్ ఫైనల్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్యకుమార్ యాదవ్, అభిషేక్ శర్మ పాల్గొన్నారు. విలేకరులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. ఈ విజయం దేశ ప్రజల ముఖాల్లో చిరునవ్వులు చిందించి ఉంటుందని సూర్య అన్నాడు. ట్రోఫీని తీసుకోకపోవడంపై స్పందిస్తూ.. తన కెరీర్‌లో ఒక విజేత జట్టు ట్రోఫీని నిరాకరించడం బహుశ ఇదే తొలిసారి కావచ్చన్నాడు. అయితే ట్రోఫీ తీసుకునేందుకు తాము అర్హులమే అయినప్పటికీ తిరస్కరించినట్లు చెప్పాడు. ఇక కరచాలనం వివాదం, ట్రోఫీ తీసుకోకపోవడానికి కారణాలపై పాక్ జర్నలిస్టు అడిగిన సమాధానాలను సూర్య దాటవేశాడు. మ్యాచ్ అనంతరం ప్రెసెంటేషన్ కార్యక్రమంలోనూ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడలేదు.

యుద్ధభూమిలోనూ.. మైదానంలోనూ ఒకటే ఫలితం: ప్రధాని మోదీ

పహల్గాం ఉగ్రదాడి.. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం ఆసియా కప్ జరగడంతో తీవ్రమైన బజ్ ఉంటుందని అనుకున్నప్పటికీ 'బాయ్‌కాట్' ట్రెండింగ్‌తో భారత్, పాక్ తొలి మ్యాచ్ వెలవెలబోయింది. తొలి మ్యాచ్‌లో పాక్‌పై భారత్ గెలిచిన అనంతరం ఆ జట్టు క్రికెటర్లకు భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వివాదం చెలరేగింది. మ్యాచ్ అనంతరం కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్రదాడి బాధితులతోపాటు సైన్యానికి ఈ విజయం అంకితం చేస్తున్నట్లు ప్రకటన చేయడంతో పాక్‌కు గాయంపై కారం పోసినంత పనైంది. అనంతరం సూపర్-4లో మ్యాచ్‌లో పాక్ ఆటగాడు హారిస్ రవూఫ్ 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి వెకిలి చేష్టలతో భారత్‌ను కవ్వించాడు. అయితే చచ్చీచెడి పాక్ ఫైనల్ చేరడంతో.. ఇక చిరకాల ప్రత్యర్థుల మ్యాచ్‌కు మళ్లీ క్రేజ్ వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్‌కు స్టేడియం నిండిపోయింది. ఇక భారత్ ఫైనల్‌లో గెలిస్తే ఆ దేశం నుంచి ట్రోఫీతీసుకోవడానికి భారత్ నిరాకరించవచ్చనే వార్తలు వచ్చాయి.

# ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తును ఆపుతావా?

నాగర్‌కర్నూల్: కృష్ణానదిపై ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తోందని, నల్లమల పులిగా చెప్పుకునే సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే ఆల్మట్టి పనులు ఆపాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో బీఆర్‌ఎస్ రోడ్‌షో నిర్వహించిన అనంతరం జరిగిన జనగర్జన బహిరంగసభలో మాట్లాడారు. ఆల్మట్టి నిర్మాణంపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నాటి నుంచే పోరాటం సాగిందన్నారు. ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం రూ.70వేల కోట్లతో ఆల్మట్టి ఎత్తును 5 మీటర్లు పెంచేందుకు నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఇదే జరిగితే కృష్ణానది నుంచి పాలమూరుకు ఒక్క చుక్కనీరు కూడా రాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఒప్పించి పనులు ఆపాలని కోరారు. నల్లమల పులిగా గర్జిస్తారా? లేక పిల్లిలా ఇంట్లో కూర్చుంటారా? సీఎం రేవంత్ తేల్చుకోవాలన్నారు. అప్పుడే ఆయన నల్లమల పులో లేక నక్కో తేలుతుందని చెప్పారు. రాహుల్‌గాంధీ తనను సీఎం పదవి నుంచి ఎప్పుడు తీసేస్తాడోనన్న భయంతో రేవంత్ గడుపుతున్నారన్నారు. కేసీఆర్‌కు పేరొస్తదనే పాలమూరు ముట్టుకోవడం లేదు బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు కింద చేపట్టిన నార్లాపూర్, ఏదుల, వట్టెం, కర్వెన, ఉద్దండాపూర్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని కేటీఆర్ చెప్పారు. ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి కాగా, మిగిలిన 10 శాతం పనులను సీఎం రేవంత్ రెండేళ్లు గడిచినా పూర్తి చేయలేకపోయారని విమర్శించారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు పేరు వస్తుందనే ఈ ప్రాజెక్టును ముట్టుకోవడం లేదన్నారు.



**చరిత్రలో ఏ సీఎం ఇంత హీనంగా మాట్లాడలేదు**

గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్, రోశయ్య, కిరణ్‌కుమాుర్‌రెడ్డి, కేసీఆర్ వంటి నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినా ఏనాడూ సీఎం రేవంత్ తరహాలో హీనంగా మాట్లాడలేదని కేటీఆర్ చెప్పారు. గుడ్లతో గోటీలాడుతా.. పేగులు తీసి మెడలో వేసుకుంటానంటూ గలీజు మాటలు మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రం దివాలా తీసిందని, కేన్సర్ పేషెంట్‌లా ఉందంటూ, తనను కోసినా రూపాయి రాదంటూ మాట్లాడటం ఆయన చిల్లర బుద్ధికి నిదర్శనమన్నారు.స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

అచ్చంపేటలో ఎమ్మెల్యే ఓడినా కేసీఆర్ గెలుస్తారని ఇక్కడి ప్రజలు అనుకున్నారని, రాష్ట్రమంతా ఇలాగే అనుకునే మోసపోయారని కేటీఆర్ చెప్పారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. గత ఏడాది మంత్రి పొంగులేటి ఇంట్లో ఈడీ దాడులు చేసి నోట్ల కట్టలు దొరికాయని వార్తలు వచ్చాయని, ఇప్పుడు ఈడీ, మంత్రి ఎవరూ నోరు విప్పడం లేదని చెప్పారు. దీనిని బట్టే కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటేనని తెలుస్తోందన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదని.. కాంగ్రెస్, బీజేపీ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సభలో ఎమ్మెల్సీలు చల్లా వెంకట్రామిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వరరెడ్డి, జైపాల్‌యాదవ్, పట్నం నరేందర్‌రెడ్డితోపాటు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# భారత్‌కు విజయ 'తిలకం'




దుబాయ్: ఆసియా కప్ టి20 టోర్నీలో భారత్ విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా టోర్నీ చరిత్రలో 9వ సారి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఆదివారం హోరాహోరీగా సాగిన ఫైనల్లో భారత్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 57బీ 5 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా, ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 46బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. వీరిద్దరు తొలి వికెట్‌కు 58 బంతుల్లో 84 పరుగులు జోడించారు. పాక్ కేవలం 33 పరుగులకే చివరి 9 వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ (4/30) ఆకట్టుకోగా... బుమ్రా, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి తలా 2 వికెట్లు తీశారు.

అనంతరం భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' తిలక్ వర్మ (53 బంతుల్లో 69 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) అజేయ అర్ధ సెంచరీ సాధించగా... శివమ్ దూబే (22 బంతుల్లో 33బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), సంజు సామ్సన్ (21 బంతుల్లో 24బీ 2 ఫోర్లు, 1 సిక్స్) అండగా నిలిచి విజయంలో కీలక పాత్ర పోషించారు.

**రాణించిన ఓపెనర్లు...**

భారత్‌తో ఆడిన సూపర్%-%4 మ్యాచ్ తరహాలోనే ఈసారి కూడా పాక్ ఇన్నింగ్స్ జోరుగా మొదలైంది. ఓపెనర్లు ఫర్హాన్, ఫఖర్ పదునైన షాట్లతో సరైన పునాది వేశారు. ముఖ్యంగా ఫర్హాన్ దూకుడు ప్రదర్శిస్తూ బుమ్రా ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టాడు. పవర్‌ప్లేలో 45 పరుగులు చేసిన జట్టు... తర్వాతి 4 ఓవర్లలో 42 పరుగులు రాబట్టడంతో 10 ఓవర్లు ముగిసేసరికి స్కోరు 87 పరుగులకు చేరింది.

గత మ్యాచ్‌లో భారత్‌పై పాక్ తొలి 10 ఓవర్లలో వికెట్ నష్టానికి 91 పరుగులు సాధించింది. 35 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న ఫర్హాన్‌ను వరుణ్‌ను అవుట్ చేయడంతో పాక్ తొలి వికెట్ కోల్పోయింది. మూడో స్థానంలో వచ్చిన సయిామ్ అయూబ్ (14) ఈసారి రెండంకెల స్కోరు చేయగలిగాడు. 12.4 ఓవర్లలో జట్టు స్కోరు 113/1 వద్ద నిలిచింది. ఈ దశలో మరో 44 బంతులు మిగిలి ఉండగా పాక్ భారీ స్కోరు సాధించడం ఖాయమనిపించింది.

అయితే భారత బౌలర్లు చెలరేగడంతో పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. పాక్ బ్యాటర్లు ఎవరూ కనీసం క్రీజ్‌లో నిలవలేక చెత్త షాట్లతో వరుసగా వికెట్లు సమర్పించుకున్నారు. వరుసగా నాలుగు ఓవర్లలో ఒక్కో వికెట్ చొప్పున అయూబ్, హారిస్ (0), ఫఖర్, తలత్ (1) వెనుదిరిగారు. ఆ తర్వాత ఒకే ఓవర్లో మూడు వికెట్లతో కుల్దీప్ పాక్ పని పట్టాడు. అతడిని ఎదుర్కోలేక సల్మాన్ (8), అఫ్రిది (0), ఫహీమ్ (0) అవుటయ్యారు. మిగిలిన రెండు వికెట్లు తీసేందుకు భారత్‌కు ఎక్కువ సమయం పట్టలేదు. 39 బంతుల వ్యవధిలో పాక్ చివరి 9 వికెట్లు చేజార్చుకుంది!

**కీలక భాగస్వామ్యాలు...**

ఛేదనలో భారత్ ఆరంభంలో తడబడింది. అద్భుత ఫామ్‌లో ఉన్న అభిషేక్ శర్మ (5)ను నిలువరిచడంలో పాక్ సఫలం కాగా... కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), శుబ్‌మన్ గిల్ (12) కూడా విఫలమయ్యారు. దాంతో స్కోరు 20/3కి చేరింది. ఈ దశలో తిలక్, సామ్సన్ కలిసి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరు చక్కటి షాట్లతో ఇన్నింగ్స్‌ను నడిపించారు.

నాలుగో వికెట్‌కు 50 బంతుల్లో 57 పరుగులు జత చేసిన అనంతరం సామ్సన్ వెనుదిరిగాడు. అయితే తిలక్, దూబే భాగస్వామ్యంలో జట్టు గెలుపు దిశగా పయనించింది. వీరిద్దరు 40 బంతుల్లోనే 60 పరుగులు జోడించడంతో జట్టు విజయం దాదాపుగా ఖాయమైంది. విజయానికి 10 పరుగుల దూరంలో దూబే అవుటైనా... తిలక్, రింకూ సింగ్ (4 నాటౌట్) కలిసి మ్యాచ్‌ను ముగించారు.

తిలక్ వర్మ
పరుగులు 69
బంతులు 53
1%ఇ 27
2 ఇ 3
4 ఇ 3
6 ఇ 4
స్ట్రయిక్‌రేట్ 130.18

**బుమ్రా అలా...**

భారత్‌తో గత మ్యాచ్‌లో పాక్ బౌలర్ రవూఫ్ యుద్ధంలో భారత విమానాలు నేలకూలినట్లుగా సైగలు చేస్తూ తమ దుర్బుద్ధిని ప్రదర్శించాడు. దీనిపై అతనికి ఐసీసీ జరిమానా కూడా విధించింది. ఫైనల్లో చక్కటి బంతితో రవూఫ్‌ను బుమ్రా బౌల్డ్ చేశాడు. వెంటనే బుమ్రా కూడా అదే తరహాలో విమానం నేలను ఢీకొట్టినట్లుగా సైగ చేస్తూ రవూఫ్‌ను సాగనంపడంతో స్టేడియం హోరెత్తిపోయింది.

**ట్రోఫీని స్వీకరించని భారత జట్టు**

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ తర్వాత అనూహ్యం చోటు చేసుకుంది. మ్యాచ్ ముగిసి గంట సమయం దాటినా బహుమతి ప్రదానోత్సవం జరగలేదు. దాంతో ఏం జరిగిందనే అంశంపై చర్చ మొదలైంది. భారత జట్టు విజేత ట్రోఫీని స్వీకరించే విషయంలో వివాదం నెలకొనడమే అందుకు కారణమని తేలింది.

ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చైర్మన్ అయిన మొహసిన్ నఖ్వీ చేతుల మీదుగా కప్‌ను అందుకునేది లేదని టీమిండియా స్పష్టం చేసింది. చివరకు నఖ్వీ నుంచి మాత్రమే కాదు...తాము అసలు ట్రోఫీని తీసుకునేది లేదని సమాచారం ఇచ్చింది. దాంతో నిర్వాహకులు ట్రోఫీ ప్రదానోత్సవం లేకుండానే కార్యక్రమాన్ని ముగించారు. తిలక్, దూబే, అభిషేక్ మాత్రం తమ వ్యక్తిగత బహుమతులు అందుకున్నారు.

'క్రీడా మైదానంలో ఆపరేషన్ సిందూర్... ఫలితం మాత్రం ఒక్కటే... భారత్ విజయమే... మన క్రికెటర్లకుఅభినందనలు'. %-%నరేంద్ర మోదీ, భారత ప్రధాని

**స్కోరు వివరాలు**

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (సి) తిలక్ వర్మ (బి) వరుణ్ 57బీ ఫఖర్ (సి) కుల్దీప్ (బి) వరుణ్ 46బీ అయూబ్ (సి) బుమ్రా (బి) కుల్దీప్ 14బీ హారిస్ (సి) రింకూ (బి) అక్షర్ 0బీ సల్మాన్ (సి) సామ్సన్ (బి) కుల్దీప్ 8బీ తలత్ (సి) సామ్సన్ (బి) అక్షర్ 1బీ నవాజ్ (సి) రింకూ (బి) బుమ్రా 6బీ అఫ్రిది (ఎల్బీ) (బి) కుల్దీప్ 0బీ ఫహీమ్ (సి) తిలక్ వర్మ (బి) కుల్దీప్ 0బీ రవూఫ్ (బి) బుమ్రా 6బీ అబ్రార్ అహ్మద్ (నాటౌట్) 1బీ ఎక్స్‌ట్రాలు 7బీ మొత్తం (19.1 ఓవర్లలో ఆలౌట్) 146. వికెట్ల పతనం: 1%-84, 2-113, 3-114, 4-126, 5-131, 6-133, 7-134, 8-134, 9-141, 10-%146. బౌలింగ్: శివమ్ దూబే 3%-0-23-%0, బుమ్రా 3.1%-0-25-%2, వరుణ్ చక్రవర్తి 4%-0-30-%2, అక్షర్ పటేల్ 4%-0-26-%2, కుల్దీప్ యాదవ్ 4%-0-30-%4, తిలక్ వర్మ 1%-0-9-0.

భారత్ ఇన్నింగ్స్: అభిషేక్ శర్మ (సి) రవూఫ్ (బి) ఫహీమ్ 5బీ గిల్ (సి) రవూఫ్ (బి) ఫహీమ్ 12బీ సూర్యకుమార్ (సి) సల్మాన్ (బి) అఫ్రిది 1బీ తిలక్ వర్మ (నాటౌట్) 69బీ సామ్సన్ (సి) ఫర్హాన్ (బి) అబ్రార్ 24బీ శివమ్ దూబే (సి) అఫ్రిది (బి) ఫహీమ్ 33బీ రింకూ సింగ్ (నాటౌట్) 4బీ ఎక్స్‌ట్రాలు 2బీ మొత్తం (19.4 ఓవర్లలో 5 వికెట్లకు) 150. వికెట్ల పతనం: 1%-7, 2-10, 3-20, 4-77, 5-%137. బౌలింగ్: షాహిన్ అఫ్రిది 4%-0-20-%1, ఫహీమ్ 4%-0-29-%3, నవాజ్ 1%-0-6-%0, రవూఫ్ 3.4%-0-50-%0, అబ్రార్ 4%-0-29-%1, అయూబ్ 3%-0-16-0.

# ఇలా చేస్తే తగ్గుతుంది..!



కొన్నిసార్లు.. ఏదో బరువు మోసినట్లు, మెడపై ఒత్తినట్లు.. మెడ నుంచి భుజాల వరకూ నొప్పి వస్తూ ఉంటుంది. ఇలా ఉంటే.. ఏ పని చేసుకోలేరు, చిన్న బరువు ఎత్తినా ఇబ్బందిగా ఉంటుంది. అదే పనిగా కంప్యూటర్ ముందు కూర్చొన్నా, వంటగదిలో గంటల కొద్దీ నిలబడి పనిచేసినా ఈ నొప్పి వస్తుంటుంది. ఈ నొప్పి నుంచి ఎలా ఉపశమనం పొందాలో ఈ స్టోరీలో చూద్దాం.

కుర్చీలో నిటారుగా కూర్చోవాలి. చేతులను అలాగే ఉంచి, భుజాలతో చెవులను తాకుతున్నట్లుగా చేయాలి. అలా 10-20 సార్లు చేయండి. ఆ తర్వాత నిటారుగా కూర్చొని మెడ వంచి తల భుజానికి ఆనేలా కొన్ని సెకన్లపాటు ఉంచాలి. ఇరువైపులా కొద్దిసేపు ఇలా చేస్తే నొప్పి నుంచి కొంత ఉపశమనం లభిస్తుంది.

నొప్పి ఎక్కువగా ఇబ్బంది పెడుతుంటే.. పని పక్కన పెట్టి, కొంచెం సేపు పడుకొని విశ్రాంతి తీసుకోండి. ఇంకా తగ్గకపోతే.. ఏదైనా క్లాత్‌లో ఐస్ క్యూబ్స్ వేసుకుని నొప్పి ఉన్న ప్రాంతంలో అద్ది ఉంచండి. 10-20 నిమిషాలు ఉంచితే నొప్పి దూరమవుతుంది. రోజులో కనీసం 3-4 సార్లు ఇలా చేస్తే నొప్పి కొంత తగ్గుతుంది.

చేతులను ముందుకు చాచి, ఒక్కో చేతిని సవ్య, అపసవ్య దిశల్లో సర్కిల్‌లో తిప్పాలి. ఇలా 5-10 నిమిషాలు చేసినా ఉపశమనం దొరుకుతుంది. %ంష్ట్రశీబశ్రీ=వతీ జూఖఱఅ మెడ నుంచి భుజం వరకు నొప్పి ఇబ్బంది పెడుతుంటే.. చేతులను పక్కకీ, ముందుకీ చాచండి.. ఆ తర్వాత కిందకి దించండి. కుర్చీలో మెడను వెనక్కి వాల్చినట్లు కూర్చున్నా మంచిదే.

శరీరం అలసి పోయినా.. ఏదో పొడుస్తున్నట్లుగా ఈ నొప్పి వస్తుందని నిపుణులు అంటున్నారు. అదే పనిగా కూర్చొని లేదా నిల్చొని ఉంటున్నామని అనిపిస్తే మధ్య మధ్యలో




నడవడం, కాసేపు చేతులు, మెడ స్ట్రెచింగ్ వంటివి చేస్తే ఈ సమస్య ఉండదు. గోరువెచ్చని నీటిలో కాస్త కళ్లుప్పు వేసుకొని స్నానం చేసినా వాపు కారణంగా వచ్చే నొప్పు తగ్గుతుంది. లేదా వేడినీటి కాపడమైనా సరిపోతుం ది. అయితే నేరుగా చర్మంపై పెట్టకండి. ఏంత చేసిన నొప్పి తగ్గకపోతే.. డాక్టర్‌ను సంప్రదిం చడం మేలు.

# చలికాలంలో వెల్లుల్లి తింటే..



చలికాలంలో డైట్‌లో చేంజెస్ చేయడం చాలా ముఖ్యం. కొన్ని ఫుడ్స్ తీసుకుంటే ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు. అందులో భాగంగా వెల్లుల్లి తినడం ఎందుకు ముఖ్యమో తెలుసుకుందాం.

చలికాలంలో వెల్లుల్లి తింటే చాల సమస్యలు దూరమవుతాయి. వెల్లుల్లిలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలని దూరం చేసే ఎన్నో లక్షణాలు ఉన్నాయి. వెల్లుల్లిలో ఉండే కొన్ని పోషకాలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. దీంతో చాలా ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.



వెల్లుల్లిలోని పోషకాలు.. వెల్లుల్లిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఇన్ఫెక్షన్లతో పోరాడేందుకు సాయపడతాయి. అల్లిసిన్ అనే సమ్మేళనం కూడా ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్స్ నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ నుండి శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడి ఇమ్యూనిటీని పెంచుతాయి.

జలుబు, ఫ్లూ.. చలికాలంలో జలుబు, దగ్గు వంటి సమస్యలతో చిన్నపిల్లలే కాకుండా పెద్దలు కూడా బాధపడుతుంటారు. అలాంటి వారు రెగ్యులర్‌గా వెల్లుల్లిని తినాలి. వెల్లుల్లిని పచ్చళ్ళ, కూరల్లో కలపి తింటే ఇమ్యూనిటీ పెరిగి జలుబు దూరమవుతుంది.

శరీర ఉష్ణోగ్రత పెరగడం.. వెల్లుల్లిలో వేడి పుట్టించే గుణాలు ఉన్నాయి. ఇవి శరీర ఉష్ణోగ్రతని పెంచి చలిని తగ్గిస్తుంది. వెల్లులి తీసుకుంటే రక్త ప్రసరణ పెరుగుతుంది. ఇది చేతులు, కాళ్ళకి వెచ్చదనాన్ని అందించి జలుబు నుండి ఉపశమనం అందుతుంది.

గుండె ఆరోగ్యం.. చలికాలంలో వెల్లుల్లి రసం తీసుకుంటే వ్యాధులని తగ్గించి గుండె ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రక్తపోటుని తగ్గిస్తుంది. కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. చలికాలంలో గుండెపోటు, ఇతర సమస్యలు దూరమవుతాయి.

ఇమ్యూనిటీ.. వెల్లుల్లిలోని అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, ఇమ్యునోమోడ్యులేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెరుగుతుంది. కాబట్టి, చలికాలంలో వెల్లుల్లి తినడం మంచిది. జీర్ణరసాలు, ఎంజైమ్స్ ఉత్పత్తిని ప్రేరేపించ డంలో సాయపడుతుంది. ఆహారాన్ని జీర్ణం చేయడం, పోషకాల ను గ్రహించడాన్ని సులభతరం చేస్తుంది. దీంతో ఆహారం నుండి అవసరమైన పోషకాలు శరీరానికి అందుతాయి.

# ఈ జాగ్రత్తలు కచ్చితంగా తీసుకోవాలి



మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



సరైన బేస్ ఎంచుకోండి..

మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్, క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.



మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపో తుంది. అప్పుడు తొలగించడం సులభమవు తుంది. ఆ తర్వాత. . ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను చేతు ల్లోకి తీసుకొని ముఖా నికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజ సిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. ఇలాంట ప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శు భ్రం చేసు కున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# ముఖం మెరుస్తుందట..



ముఖం అందంగా కనిపించాలని చాలా మంది రోజ్‌వాటర్ రాస్తుంటారు. కానీ, అందులో బంగాళాదుంప రసం కలిపి ముఖానికి రాస్తే మరింత కాంతివంతంగా మారుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. ఈ రెండింటిని కలిపి రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గి ముఖం మెరుస్తుందట.. సాధారణంగా ముఖంపై మచ్చలు పోగొట్టి అట్రాక్టివ్‌గా కనిపించాలంటే బంగాళాదుంప రసం హెల్ప్ చేస్తుంది. దీని వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్, విటమిన్స్ చర్మాన్ని చక్కగా కనిపించేలా చేస్తాయి.

బంగాళాదుంప, రోజ్‌వాటర్..

బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ కలిపి ముఖానికి అప్లై చేస్తే చర్మానికి మేలు జరుగుతుంది. అవేంటి? ఈ రెండింటిని కలిపి ఎలా అప్లై చేయాలి. వీటి వల్ల కలిగే లాభాలు ఏంటో పూర్తిగా తెలుసుకోండి.



మొటిమలు.. ఈ రెండింటిని కలిపి రాస్తే ముఖంపై మొటిమల సమస్య కూడా తగ్గుతుంది. రెండింటిని బాగా కలిపి ముఖానికి అప్లై చేసి తర్వాత సాధారణ నీటితో కడగాలి. ఇలా చేస్తే మొటిమల సమస్య తగ్గుతుంది.



పిగ్మంటేషన్.. మీ చర్మం నల్లగా ఉంటే బంగాళాదుంప రసం, రోజ్ వాటర్ రెండూ కూడా డార్క్ స్కిన్‌ని దూరం చేస్తుంది. చర్మం నల్లబడడం, పిగ్మంటేషన్ రెండింటిని దూరం చేస్తాయి. ఇందుకోసం రెండింటిని కలిపి చర్మానికి అప్లై చేసి 10 నుండి 15 నిమిషాల పాటు అలానే ఉంచి చర్మాన్ని క్లీన్ చేయండి. ఇక చర్మంపై ఏర్పడిన మచ్చల్ని తగ్గించడంలోనూ రోజ్ వాటర్, బంగాళాదుంప జ్యూస్ హెల్ప్ చేస్తుంది. ఈ రెండింటిని ఓ గిన్నెలో కలిపి అందులోనే పసుపు రాయండి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాల తర్వాత ముఖాన్ని క్లీన్ చేస్తే మచ్చలు తగ్గి ముఖం కాంతివంతంగా మారతుంది.



# ఈ స్నాక్స్ తింటే.. బరువు కంట్రోల్‌లో ఉంటుంది..!

శీతాకాలంలో కొంతమంది బరువు పెరుగుతుంటారు. వాతావరణం చల్లగా ఉండటం, చలి వంటి కారణాల వల్ల.. వ్యాయమం చేయడానికి చాలామంది బద్ధకిస్తూ ఉంటారు. అంతేకాదు, ఈ సీజన్‌లో జీవక్రియ పనితీరు నెమ్మదిస్తుంది. దీంతో శరీరంలో పేరుకున్న ప్యాట్ కరగడానికి చాలా కష్టం అవుతుంది. దీంతో చాలామంది బరువు పెరుగుతారు. బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి మన డైట్ విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ సీజన్ కొన్ని హెల్తీ స్నాక్స్ మన డైట్‌లో చేర్చుకుంటే.. బరువును కంట్లోల్‌లో ఉంచడానికి సహాయపడతాయని నిపుణులు అంటున్నారు. వీటిలో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి మీ ఆకలని కంట్రోల్‌లో ఉంచుతాయి, కేలరీ ఇన్‌టేక్ తగ్గిస్తాయి. తద్వారా బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అంతకాదా, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచడానికి, రోజంతా మిమ్మల్ని యాక్టివ్‌గా ఉంచడానికీ తోడ్పడతాయి.?

వేయించిన శనగలు.. మీ బరువును కంట్రోల్‌లో ఉంచుకోవడానికి, బరువు తగ్గించుకోవడానికి.. వేయించిన శనగలు బెస్ట్ స్నాకింగ్ ఆప్షన్. సెనగల్లోని ప్రొటీన్, ఫైబర్ కలిసి నెమ్మదిగా జీర్ణం కావడంతోపాటు ఆకలికి సంబంధించిన హార్మోన్ శాతాన్ని తగ్గిస్తాయి. ఫలితంగా క్యాలరీల శాతం తగ్గడంతో సెనగల్ని తినేవాళ్లలో బరువుతోపాటు నడుం చుట్టుకొలత కూడా తగ్గిందని నిపుణులు అంటున్నారు. సెనగల్లోని ఫైబర్ మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. ఫైబర్ పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగానూ ఉంచడంతోపాటు కొలెస్ట్రాల్‌నీ తగ్గిస్తుంది.

బెర్రీలు, యోగర్ట్.. యోగర్ట్‌లో ప్రొటీన్ అధికంగా ఉంటుంది.. ఇది కణజాలాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్ రిచ్ బెర్రీలను పెరుగులో యాడ్ చేసుకుని తింటే.. శరీరానికి అవసమైన విటమిన్లు, మినరల్స్ అందిస్తుంది. గట్ ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. రా కోకో పౌడర్, 80-90 శాతం డార్క్ చాక్లెట్ ఉన్నవే ఎంచుకోండి. ఇది చెడు కొవ్వును తగ్గించడమే కాదు రోగనిరోధక శక్తినీ పెంచుతుంది. రోజుకి 1 లేదా 2 క్యూబ్స్ తీసుకుంటే చాలు.






ఆల్మండ్ బటర్, యాపిల్ ముక్కలు.. యాపిల్స్‌లో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఫైబర్ మీ కడుపును నిండుగా ఉంచుతుంది, తద్వారా మీ అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇది మీరు బరువు పెరగకుండా సహాయపడుతుంది. ఆల్మెండ్ బటర్‌లోని ఆరోగ్యకరమైన కొవ్వులు శరీరానికి మేలు చేస్తాయి.



వేయించిన నట్స్.. బాదం, వాల్‌నట్స్, జీడిపప్పులు, పిస్తా వంటి డ్రైఫ్రూట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. రోజూ గుప్పెడు వేయించిన డ్రై ఫ్రూట్స్ తింటే.. మీ కడుపు నిండుగా ఉంటుంది. ఈ గింజల్లోని ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు మీ బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను తగ్గించి.. మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.



ఉడకబెట్టిన చిలగడదుంపలు.. చిలగడ దుంపల్లో బీటా-కెరొటిన్, విటమిన్-ఈ, సి, బి-6, పొటాషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. వీటిల్లో గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది, ఇది బ్లడ్ షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుతుంది. ఈ దుంపల్లో మనకి అవసరమైన ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది శరీర కణాల సామర్థ్యాన్ని పెంచి అన్ని భాగాలకు ఆక్సిజన్ సరఫరాని మెరుగుపరుస్తుంది. ముఖ్యంగా రోగ నిరోధక వ్యవస్థకు కీలకమైన తెల్లరక్తకణాల ఉత్పత్తికి సాయపడతాయి. వీటిలో ఉండే కెరొటెనాయిడ్స్ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తూ రక్తంలో చక్కెర స్థాయిని, ఇన్సులిన్‌ను నియంత్రిస్తాయి. తద్వారా తిన్న పదార్థాలు కొవ్వుగా మారకుండా చేస్తాయి. ఇవి స్నాక్ రూపంలో తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

# జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. ఈ 5 ఫుడ్స్ అసలు తినొద్దు..!

మీ డ్రీమ్ జాబ్ ఇంటర్వ్యూ కోసం మీరు చాలా బాగ రెడీ అయ్యారు. ఆ జాజ్ మీకే వస్తుంది అనే నమ్మకంతో ఉన్నారు. ఇంటర్వ్యూ చేసే వారి ఎదుట చాలా కాన్ఫిడెంట్‌గా కూర్చున్నారు. అంతా మీరు అనుకున్నట్లే జరుగుతుంది, ప్రతీది కరెక్ట్‌గా ఉంది అనుకునే సమయంలో.. మీ పొట్టలో గడబిడగా ఉన్నట్లు, కడుపులో నుంచి శబ్దాలు, నోటి నుంచి బ్రేవ్ మనే సౌండ్స్ వస్తే.. ఇంటర్వ్యూ చేసే వ్యక్తి మిమ్మల్ని వింతగా, ఆశ్చర్యంగా చూస్తూ ఉంటారు. ఈ పరిస్థితి మీకు ఎబ్బెట్టుగా అనిపించవచ్చు. మీరు ఇంటర్వ్యూకు వచ్చే ముందు తిన్న ఆహారం వల్ల ఈ వింత పరిస్థితి ఎదురయ్యే అవకాశం ఉంది.



ఇబ్బందికర పరిస్థితులను నివారించడానికి ఇంటర్వ్యూకు వెళ్లే ముందు పూర్తిగా నివారించాల్సిన కొన్ని ఆహారాలు ఉన్నాయి.



ఉల్లిపాయలు, వెల్లుల్లి.. ఉల్లిపాయలు, వెల్లుల్లి దాదాపు అన్ని వంటల్లో ఉంటాయి. అయితే, జాబ్ ఇంటర్వ్యూకు వెళ్లేటప్పుడు.. ఉల్లిపాయ, వెల్లుల్లి ఉన్న వంటకాలను తినకుండా ఉండటం మంచిది. ఈ రెండు ఆహారాలకు ఘాటైన వాసన ఉంటుంది, ఇవి నోటిద దర్వాసనకు కారణం అవుతాయి. మీ నోటి నుంచి దుర్వాసన వస్తే.. మిమ్మల్ని ఇంటర్వ్యూ చేసే వ్యక్తికి మీపై చెడు అభిప్రాయం కలుగిస్తుంది, మీరు శుభ్రంగా ఉండరనే అభిప్రాయం వారికి కలుగుతుంది. ఉల్లిపాయ, వెల్లుల్లి కడుపు ఉబ్బరం, కడుపులో అసౌకర్యం వంటి సమస్యలను కూడా కలిగిస్తాయి. ఒకవేళ మీరు ఇంటర్వూకు ముందు వాటిని తిన్నా.. కచ్చితంగా బ్రష్ చేసుకోండి.



వేయించిన ఆహారం.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు వేయించిన ఆహారాన్ని నివారించండి. వేయించిన ఆహార పదార్థాల్లో.. నూనె ఎక్కువగా ఉంటుంది. ఇది అజీర్ణం, వికారం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అవి మీ కడుపులో రంబ్లింగ్ శబ్దాలను కూడా కలిగిస్తాయి, ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. మీ ఇంటర్వ్యూకు వెళ్లే ముందు కచోరీ, ఫ్రెంచ్ ఫ్రైస్, పకోడి వంటి ఫ్రైడ్ ఫుడ్స్ తినొద్దు.

కెఫిన్.. చాలామంది ఇంటర్వ్యూలో యాక్టివ్‌గా సమాధానాలు చెప్పడానికి, రిఫ్రెష్‌గా ఉండటానికి.. కాఫీ, టీ లాంటి కెఫిన్ డ్రింక్స్ తాగుతుంటారు. అయితే, ఇంటర్వ్యూకు వెళ్లే ముందు ఇవి తాగితే.. మీ ఏకాగ్రత దెబ్బతింటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాటికి పూర్తిగా దూరం పెట్టడం మంచిది.



షుగర్ ఫుడ్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. స్వీట్స్, కేక్‌లు, డోనట్స్, చాక్లెట్స్, క్యాండీలు వంటి.. చక్కెర అధికంగా ఉండే ఫుడ్స్ తినొద్దు. ఇవి వికారం, వణుకుతున్న అనుభూతిని కలిగిస్తుంది. వాటికి బదులు ప్రొటీన్, ఫైబర్ రిచ్ ఫుడ్స్ తీసుకోండి. ఇవి మమ్మల్ని యాక్టివ్‌గా ఉంచుతాయి.



కార్బోనేటేడ్ డ్రింక్స్.. ఇంటర్వ్యూకు వెళ్లే ముందు.. కార్బోనేటేడ్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలి. వీటిలో చక్కెరతో పాటు కార్బన్ డై ఆక్సైడ్ కూడా ఉంటుంది. ఇది మీ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీనికారణంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు ఎదురవుతాయి.

# ఇకపై యూపీఐ లిమిట్ రూ.5 లక్షలు..

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా సెక్యూరిటీల మార్కెట్లో చెల్లింపులు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా తెలిపింది. సురక్షితంగా, సమర్థవంతంగా చెల్లింపులు చేసేందుకు, మోసగాళ్ల నుంచి చట్టబద్ధమైన ఆర్థిక ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యూపీఐ చెల్లింపుల పరిమితిని రూ. 5 లక్షలకు పెంచనున్నట్లు తెలిపింది.

ప్రస్తుతం దేశీయ డిజిటల్ చెల్లింపుల్లో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)దే అగ్రస్థానం. నిత్యం కోట్లల్లో ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సెక్యూరిటీల్లో పెట్టుబడులు పెట్టేందుకు సైతం యూపీఐ అనుమతించారు. అయితే, యూపీఐ ద్వారా మోసాలు పెరుగుతున్న క్రమంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. సెక్యూరిటీల




మార్కెట్‌లో చెల్లింపులు సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేందుకు, మోసగాళ్ల నుంచి ఇంటర్మీడియరీలను వేరు చేసేందుకు కొత్త వ్యవస్థను తీసుకొస్తామని తెలిపింది. తమ వద్ద నమోదు చేసుకున్న ఆర్థిక ఇంటర్మీడియరీల కోసం ప్రత్యేక యూపీఐ అడ్రస్ రూపొందించాలనుకుంటున్నట్లు తెలిపింది.

రూ.5 లక్షలకు యూపీఐ లిమిట్ పెంపు

ఇలా చేయడం ద్వారా ఇన్వెస్టర్లు నమోదిత కంపెనీలకు మాత్రమే చెల్లిస్తున్నామని సులభంగా నిర్ధారించుకునేందుకు అవకాశం లభిస్తుందని సెబీ తెలిపింది. క్యాపిటల్ మార్కెట్ ట్రాన్సాక్షన్ల కోసం యూపీఐ పేమెంట్ల పరిమితిని రోజుకు రూ. 5 లక్షలకు పెంచాలనుకుంటున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ పరిమితి రోజుకు రూ. 2 లక్షలుగా ఉంది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో చర్చలు జరిపి తగిన నిర్ణయం తీసుకుంటా మని తెలిపింది. ఈ ప్రతిపాదనలపై సంప్రదింపుల పత్రాన్ని విడుదల చేసింది. ఫిబ్రవరి 21వ తేదీలోగా ప్రజల నుంచి అభిప్రాయాలు కోరింది.

మార్కెట్లో చెల్లింపులకు యూపీఐ విధానాన్ని 2019 లో తొలిసారి అందుబాటులోకి తీసుకొచ్చింది సెబీ. అయితే, యూపీఐ చెల్లింపుల ద్వారా మోసాలు ఎక్కువయ్యాయి. పలు నమోదు కాని కంపెనీలు ఇన్వెస్టర్లను తప్పుదారి పట్టించి, మోసపూరితంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు గుర్తించింది. ఈ సమస్య రోజు రోజుకు పెరుగుతుండడంతో పరిష్కరించేందుకు ప్రతి నమోదిత ఇంటర్మీడియరీ కోసం ప్రత్యేక ఆల్ఫాన్యూమరిక్ యూపీఐ ఐడీ రూపొందించాలని సెబీ ప్రతిపాదించింది. సరైన ఇంటర్మీడియరీకే యూపీఐ పేమెంట్లు చేరినట్లు నిర్ధారించుకునేందుకు వీలుపడుతుందని తెలిపింది. నిర్ధారణ కోసం పచ్చ రంగు త్రికోణాకారంలో, థమ్స్ అప్ చిహ్నాన్ని పంపుతారు. ఇలా త్రికోణాకారం, థమ్స్ అప్ గుర్తులు రాలేదంటే అనధికార సంస్థకు చెల్లింపులు చేసినట్లు నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.

# ఐటీ విభాగం ఛైర్మన్ కీలక వ్యాఖ్యలు



వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపులు కల్పిస్తున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఈ క్రమంలో కొత్త పన్ను విధానంపై కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు ఛైర్మన్ రవి అగర్వాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై 90 శాతం మంది ట్యాక్స్ పేయర్లు కొత్త విధానంలోకి మారతారని అంచనా వేశారు.

వ్యక్తిగత ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు భారీ ఉపశమనం కల్పిస్తూ రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించింది కేంద్రం.

ఈ మేరకు బడ్జెట్లో ప్రకటన చేశారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. కొత్త పన్ను విధానాన్ని మరింత ఉన్నతీకరించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేంద్ర ప్రత్యక్ష పన్నుల మండలి ఛైర్మన్ రవి అగర్వాల్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు.

90 శాతానికిపైగా పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానంలోకి మారిపోతారని అంచనా వేశారు. ఇప్పటికే పాత పన్ను విధానం నుంచి కొత్త విధానంలోకి 75 శాతం మంది ట్యాక్స్ పేయర్లు మారిపోయారని తెలిపారు.

'కొత్త పన్ను విధానంలో ఎలాంటి తగ్గింపులు, మినహాయింపులు ఉండవు. దీంతో ట్యాక్స్ నిపుణుల అవసరం లేకుండానే ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేసుకోవచ్చు.

సాధారణ పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం వెల్లడించేందుకు ఎక్కువగా కష్టపడాల్సిన పని లేదు. ఐటీఆర్- 1 ఫామ్ ద్వారా ముందుగానే వారి ఆదాయ వివరాలు, టీడీఎస్ వంటివి నమోదై ఉంటాయి.' అని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు.

ఐటీఆర్-యూలతో రూ.8,500 కోట్లు

గత సంవత్సరం 90 వేల మంది ట్యాక్స్ పేయర్లు తప్పుడు లేదా బోగస్ మినహాయింపులు క్లెయిమ్ చేస్తూ రిటర్నులు దాఖలు చేశారని రవి అగర్వాల్ తెలిపారు. ఆ తర్వాత సవరించిన రిటర్నులు సమర్పించి రూ.1000 కోట్ల వరకు పన్ను చెల్లించారని పేర్కొన్నారు. 90 లక్షల మంది ఐటీఆర్-యూ (అప్‌డేటెడ్ ఐటీఆర్)లు సమర్పించడంతో ప్రభుత్వానికి రూ.8500 కోట్లు పన్నులు వచ్చాయన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా హ్యూమన్ ఇంటెలిజెన్స్ వినియోగించడం ద్వారా వివిధ రకాల డేటాను ఎలక్ట్రానిక్ పద్ధతిలో విశ్లేషించడం ద్వారా ఐటీ శాఖ పన్ను చెల్లింపుదారుల పూర్తి సమచారాన్ని సేకరిస్తున్నట్లు చెప్పారు.

బోగస్ తగ్గింపు క్లెయిమ్‌లతో ఐటీ రిటర్నులు దాఖలు చేసేందుకు ప్రయత్నిస్తే దొరికిపోతారని హెచ్చరించారు సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్. సరైన వివరాలు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే చాలా మంది సరైన వివరాలు నమోదు చేస్తున్నారని, దీంతో ఎక్కువ మంది ఐటీ రిటర్నులను స్క్రూటినీ చేయాల్సిన అవసరం రావడం లేదని తెలిపారు.

ఏఐ సహా అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్నట్లు నొక్కి చెప్పారు. ట్యాక్స్ పేయర్లు జాగ్రత్తగా అన్ని ఆదాయాల వివరాలు వెల్లడించాలన్నారు.

# సీనియర్ సిటిజన్లకు శుభవార్త.. వాటిపై ట్యాక్స్ లిమిట్ పెంపు..



కేంద్ర ప్రభుత్వం ఇటీవలే ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో సీనియర్ సిటిజన్లకు పలు ప్రయోజనాలు ప్రకటించింది. పొదుపు పెట్టుబడులపై ట్యాక్స్ పరిమితిని రూ.1 లక్షకు పెంచడంతో పాటు పలు కీలక నిర్ణయాలు ఉన్నాయి. దీంతో సీనియర్ల చేతిలో ఎక్కువ డబ్బు మిగలనుంది.

ఈనెల తొలిరోజున ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025లో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక మార్పులను ప్రకటించారు. అందులో అత్యంత కీలకమైనది కొత్త పన్ను విధానంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం. ఈ నిర్ణయం ప్రజల వినియోగ సామర్థ్యాన్ని, పొదుపును పెంచుతుందని కేంద్రం చెబుతోంది. అలాగే 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఈసారి బడ్జెట్‌లో పలు ప్రయోజనాలు కల్పించారు. వారికి పన్ను ప్రయోజనాలు కల్పించారు. వివిధ అంశాలకు సంబంధించిన పన్ను పరిమితులను పెంచి భారీ ఊరట కల్పించారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసే సీనియర్ సిటిజన్లకు అదిరే శుభవార్త అందించింది కేంద్రం. డిపాజిట్లపై వచ్చే వడ్డీ ఆదాయంపై మూలం వద్ద పన్ను రూ.50 వేలు దాటితే 10 శాతంగా ఉండగా దానిని ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.1 లక్షకు పెంచుతున్న ట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటి గ్యారెంటీ రిటర్న్స్ ఇచ్చే పెట్టుబడులు పెట్టే సీనియర్లకు ఈ నిర్ణయం బిగ్ రిలీఫ్ ఇస్తుందని చెప్పవచ్చు. అలాగే బడ్జెట్ 2025లో అద్దె ఆదాయంపై వార్షిక టీడీఎస్ పరిమితిని సైతం పెంచారు. ప్రస్తుతం అద్దె ఆదాయం రూ.2.40 లక్షలు దాటితే టీడీఎస్ వర్తిస్తుండగా.. దానిని ఒక్కసారిగీ రూ.6 లక్షలకు పెంచారు. దీంతో రిటైర్మెంట్ తర్వాత అద్దె ఆదాయంపై ఆధారపడి జీవిస్తున్న సీనియర్ సిటిజన్లకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని చెప్పవచ్చు. సాధారణంగా లిమిట్ దాటిన తర్వాత అద్దె చెల్లింపులై టెనెంట్లు 10 శాతం టీడీఎస్ తగ్గించి రెంట్ పే చేస్తారు.

ఇప్పుడు రూ.6 లక్షల వరకు పరిమితి ఇవ్వడంతో 10 శాతం ట్యాక్స్ సీనియర్ సిటిజన్ల చేతికి అందనుంది. వారికి ఆర్థిక భరోసా కలగనుంది. ఫైనాన్స్ బిల్ 2025 పరిధిలోని టీడీఎస్, టీసీఎస్‌లో మార్పులు చేయడం ద్వారా ట్యాక్స్ పేయర్లకు మేలు జరుగుతుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. విదేశీ విద్య కోసం పంపించే డబ్బులపై టీసీఎస్ ఎత్తివేయడం విద్యార్థుల తల్లిదండ్రులపై భారాన్ని తగ్గిస్తుందని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా విదేశాల్లో చదువుల కోసం పిల్లలకు డబ్బులు పంపించే అవకాశం లభిస్తుందని చెప్పారు. వడ్డీ ఆదాయం, డివిడెండ్ ఆదాయాలపై సీనియర్ సిటిజన్లకు టీడీఎస్ పరిమితిని రెండింతలు చేశారు.

రెంటు ఆదాయంపై టీడీఎస్ పరిమితిని రూ.6 లక్షలకు పెంచారు. సీనియర్ సిటిజన్లకు అందించిన ముఖ్యమైన ప్రయోజనాల్లో వ్యక్తిగత ఆదాయపు పన్ను సైతం ఉంటుంది. ఆదాయపు పన్ను పరిమితిని కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షలకు పెంచడం సీనియర్ సిటిజన్ ట్యాక్స్ పేయర్లకు భారీ ఊరట కల్పించనుంది. అలాగే నేషనల్ సేవింగ్స్ స్కీమ్ విత్ డ్రాలపైనా ట్యాక్స్ మినహాయింపులు కల్పించారు. ఇది ట్యాక్స్ లయబిలిటీ సమస్య లేకుండా ఎక్కువ ఆదాయం అందుకునేందుకు దోహదపడుతుంది. అలాగే దీర్ఘకాలిక పొదుపును ప్రోత్సహిస్తుంది. ద్రవ్యోల్బణం పెరుగుతున్న తరుణంలో ఆదాయపు పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడం భారీ ఊరట కల్పిస్తుంది.

# నిత్యం నరకం చూస్తున్న విద్యార్థినులు!

ప్రయాణ ప్రాంగణాలు, రైల్వే స్టేషన్లు వంటి పబ్లిక్ ప్లేసుల్లో టాయిలెట్లు, బాత్రూంలు దారుణంగా ఉండడం గురించి మన అందరికీ తెలిసిందే. కానీ అంతకు మించిన స్థాయిలో నీచంగా ఉన్నాయి ఓ సర్కారు హాస్టల్లో. అక్కడుండేదంతా అమ్మాయిలే కాగా.. ఏ ఒక్క బాత్రూంకు కూడా తలుపులు లేవు. కనీసం పరిశుభ్రంగా కూడా లేవు. ఈ విషయంపై విద్యార్థినులు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా లాభం లేకపోగా.. ఎట్టకేలకు ఓ ఆధికారి చర్యలు చేపట్టారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ఉన్నా లేకపోయినా.. పెద్ద పెద్ద భవనాలు, పరిశు భ్రమైన టాయిలెట్లు మాత్రం మనకు కనిపిస్తూనే ఉంటాయి. నిర్వహణ కూడా చక్కగానే ఉంటుంది. కానీ 120 మంది విద్యార్థులు ఉంటున్న ఓ సర్కారు హాస్టల్లోని టాయిలెట్లు, బాత్రూంలకు మాత్రం తలుపులు కూడా లేవు. నిత్యం కంపు వాసన వస్తున్నా.. మూత్ర విసర్జన, మల విసర్జన, స్నానాలు చేసేటప్పుడు తోటి విద్యార్థులు చూస్తున్నా.. తప్పని సరి పరిస్థితుల్లో వారు తమ అవసరాలను తీర్చుకోవాల్సి వస్తోంది. ఈ దారుణమైన పరిస్థితిని ఎదుర్కుంటున్న ఆ విద్యార్థులు ఎవరు, ఇది ఎక్కడ జరిగిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

ఉత్తర కర్ణాటకలోని కొప్పల్ తాలూకా బేటగేరిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయానికి చెందిన వసతి గృహం పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారిపోయింది. అక్కడ మొత్తంగా 120 మంది విద్యార్థినులు ఉండి చదువుకుంటుండగా.. సరిపడా బాత్రూంలు, టాయిలెట్లు లేవు. ఉన్న వాటికి కూడా అసలు తలుపులే లేవు. ఏమాత్రం పరిశుభ్రంగా లేని ఆ బాత్రూంలు, టాయిలెట్లనే ప్రస్తుతం విద్యార్థినులు వాడుకుంటున్నారు. మల, మూత్ర విసర్జనలతో పాటు స్నానాలు చేయాలన్నా తోటి విద్యార్థులకు కనిపించే పరిస్థితి.

అయినా సరే చదువుకోవాలంటే వీటన్నిటినీ తట్టుకోవాల్సి వస్తుండగా.. విద్యార్థినులు నిత్యం నరకం చూస్తున్నారు. ఇప్పటికే ఈ విషయమై అనేక సార్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి ఫిర్యాదు చేశారు. కానీ ఎలాంటి ఉపయోగమూ లేకపోవడంతో.. పైఅధికారులకు సంప్రదించారు. ఈక్రమంలోనే సమగ్ర శిక్షా విభాగం అసిస్టెంట్ కోఆర్డినేటర్ హెచ్ అంజినప్ప జనవరి 16వ తేదీన సదరు పాఠశాలను తనిఖీ చేశారు. బాలికలు చెప్పినట్లుగా ఆ హాస్టల్లో నిర్వహణ సరిగ్గా లేదని.. బాత్రూంలు, టాయిలెట్లకు కనీసం తలుపులు కూడా లేవని నివేదిక ఇచ్చారు.

ముఖ్యంగా ఆ బడి ప్రధానోపాధ్యాయురాలు నిధులు దాచుకుంటూ నిర్వహణపై పూర్తి నిర్లక్ష్యం వహించారని తెలిపారు. ఆమె చేస్తున్న తప్పుల వల్ల పిల్లలు శిక్షను అనుభవిస్తున్నారని వివరించారు. పరిశుభ్రత లేకపోవడం వల్ల దోమలు పెరిగి అనేక మంది విద్యార్థినులు అనారోగ్యం పాలైట్లు చెప్పుకొచ్చారు. అలాగే రోజూ దుర్వాసనతో మరింత ఇబ్బంది పడుతున్నారని.. ఈ సమస్యల వల్ల కనీసం చదువుపై కూడా పూర్తిగా దృష్టి పెట్టలేకపోతున్నారని స్పష్టం చేశారు.

దీంతో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ శ్రీశైల్ బిరిదార్ జనవరి 20వ తేదీన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి బిడాగర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఈ ఉత్తర్వు ఇంకా అమలు కాలేదు. కానీ వెంటనే ఆమెపై చర్యలు తీసుకుని బడిని బాగు చేస్తామని అధికారులు వివరిస్తున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# మహిళకు ఎమ్మెల్యే ఫ్లయింగ్ కిస్.. కేసు నమోదు...





ఓ మహిళ పట్ల ఒక ఎమ్మెల్యే ప్రవర్తించిన తీరు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఆ ఎమ్మెల్యే తనకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని ఆ మహిళ ఆరోపించింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి.. ఆ ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీగా వెళ్లిన ఆ ఎమ్మెల్యే.. ఓ మహిళను చూస్తూ అసభ్యంగా సైగలు చేశారని.. ఫ్లయింగ్ కిస్ ఇచ్చారని ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగుతోంది. 70 స్థానాలకు గానూ ఒకే విడతలో ఇవాళ ఎన్నికలు నిర్వహిస్తుండగా.. ఈనెల 8వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. ఈ క్రమంలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు హోరాహోరీగా తలపడుతున్నాయి. వరుసగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని అరవింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ఉవ్విళ్లూరుతుండగా.. ఈసారైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ పీఠం కైవసం చేసుకునేది ఎవరు అనేది తేలాలంటే శనివారం వరకు ఆగాల్సిందే. అయితే అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఓ ఆప్ ఎమ్మెల్యే తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆప్ ఎమ్మెల్యే దినేష్ మోహానియా.. ఒక మహిళ పట్ల తీవ్ర అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రచారానికి వెళ్లిన దినేష్ మోహానియా.. ఒక మహిళకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చారన్న వార్త ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. ఈ నేపథ్యంలోనే రంగంలోకి దిగిన ఢిల్లీ పోలీసులు. దినేష్ మోహానియాపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఢిల్లీలోని సంగం విహార్ నియోజక వర్గం నుంచి 3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన దినేష్ మోహానియా.. తాజాగా మరోసారి అదే స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల తన నియోజకవర్గంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించిన దినేష్ మోహానియా.. ఓ మహిళతో అనుచితంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను చూస్తూ సైగలు చేసినట్లు బాధితురాలు ఆరోపించారు. ఆ తర్వాత ఆమెకు ఫ్లయింగ్ కిస్ ఇవ్వడంతో.. ఎమ్మెల్యే తీరుపై తీవ్ర ఆ?గ్రహం వ్యక్తం చేసిన ఆ మహిళ.. తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు అయింది. ఎన్నికల ర్యాలీలో భాగంగా దినేష్ మోహానియా ఫ్లయింగ్ కిస్ ఇచ్చిన ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆ వీడియో వైరల్ కావడంతో ఎమ్మెల్యేపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అయితే ఇలాంటి వివాదాలు దినేష్ మోహానియాకు ఇప్పుడు కొత్తేమీ కాదు. గత ఏడాది కూడా సంగం విహార్ నియోజకవర్గంలోని రోడ్డు పక్కన పండ్ల వ్యాపారితో ఆయన దురుసుగా ప్రవర్తించడంతో అతడిపై కేసు నమోదు అయింది. ఇక ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు జరగనుంది.

# పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు..

పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు అడుగు పెట్టనున్నారనే వార్తలు.. ఇప్పుడు భారత ఇంటెలిజెన్స్ వర్గాలను అలర్ట్ అయ్యేలా చేస్తున్నాయి. కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా పీఓకేలో ఏర్పాటు చేయనున్న ఓ కార్యక్ర మానికి హమాస్ సీనియ ర్ నేత ఒకరు పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇందులో హమాస్‌తోపాటు లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్ర సంస్థలకు చెందిన నేతలు కూడా హాజరుకానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భారత నిఘా వర్గాలు అప్రమత్తం అయ్యాయి. హమాస్ మిలిటెంట్లను అంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు.. గత కొంత కాలంగా గాజా స్ట్రిప్‌పై భీకర దాడులు జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గాజాలోకి ప్రవేశించిన ఇజ్రాయెల్ సైన్యం.. సొరంగాల్లో దాక్కొని ఉన్న హమాస్ నేతలను వెంటపడి మరీ హతమార్చుతోంది. ఈ క్రమంలోనే హమాస్‌కు కంచుకోటగా ఉన్న



గాజాలో వారి ఆటలు సాగడం లేదు. దీంతో ఇతర ప్రాంతాలపై పట్టు సాధించేందుకు హమాస్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఉగ్రవాద స్థావరాలను అడ్డాగా మారిన పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ ప్రవేశించనున్నట్లు ఊహాగానాలు వెల్లువెత్తుతు న్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి హమాస్ నేత హాజరవుతుం డటం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి హమాస్ మిలిటెంట్లు అడుగు పెడుతున్నారనే ప్రచారం నేపథ్యంలో భారత ఇంటెలి జెన్స్ వర్గాలు అప్రమత్తం అయ్యాయి. బుధవారం కాశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా.. పీవోకేలో అల్ అక్సా ఫ్లడ్స్ పేరుతో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలుస్తోంది. ఈ సభను రావల్కోట్‌లోని సబీర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు. ఇందులో హమాస్ సహా ఉగ్రసంస్థలైన లష్కరే తోయిబా, జైషే మహమ్మద్, ఇతర సీనియర్ నాయకులు కూడా పాల్గొననున్నట్లు తెలుస్తోంది. హమాస్ ప్రతినిధి ఖలీద్ కద్దౌమి ప్రసంగానికి సంబంధించి కరపత్రాలు, ఇతర మార్గాల్లో పీఓకేలో ప్రచారం చేస్తున్నారు. అయితే తన ప్రసంగంలో ఖలీద్ కద్దౌమి.. కాశ్మీర్‌లో పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి మాట్లాడవచ్చని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఇందుకు పీఓకేలో ఉన్న జిహాదీ సంస్థలు ఇన్నేళ్లుగా వారు చేస్తున్న పోరాటాలకు బలం చేకూర్చేలా వాదనలు సృష్టించేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. మసూద్ అజర్ సోదరుడు తల్హా సైఫ్, అస్గర్ ఖాన్, ఇలియాస్ మసూద్ వంటి ఉగ్రవాదులు కూడా ఈ సభకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. జమ్మూ కాశ్మీర్‌పై మంగళవారం హై లెవల్ మీటింగ్‌ను ఏర్పాటు చేశారు. జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులు, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్ల పరిస్థితిని అమిత్ షా పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, సీమాంతర చొరబాట్లను అడ్డుకోవడం సహా పలు కీలక అంశాలపై దృష్టిసారించాలని అధికారులకు కేంద్రమంత్రి సూచించారు. కాశ్మీర్‌లో వాహనాల తనిఖీలను కూడా ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఇక గతేడాది ఆగస్ట్‌లో హమాస్ నేతలతో లష్కరే తోయిబా టెర్రరిస్ట్ సైఫుల్లా ఖలీద్.. ఖతార్ రాజధాని దోహాలో భేటీ అయ్యాడు. అయితే 2018లో సైఫుల్లా ఖలీద్‌ను అమెరికా ఉగ్రజాబితాలో చేర్చింది. లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్‌కు ఈ సైఫుల్లా ఖలీద్ సన్నిహితుడు కావడం గమనార్హం.

# కొడుకు మూఢనమ్మకానికి తల్లి బలి!

డిజిటల్ యుగంలోనూ పలువురు మూఢ విశ్వాసాలపై నమ్మకం పెంచుకుంటున్నారు. వాటిని పక్క వారికి చెబుతూ వారు కూడా పాటించేలా చేస్తున్నారు. తాజాగా చదువుకుని ఉద్యోగం చేస్తున్న ఓ యువకుడు తల్లికి పక్షవాతం వచ్చింది. ఎవరో కిరోసిన్ తాగిస్తే పక్షవాతం నయం అవుతుంద ని చెప్పగా.. వెంటనే ఆ పని చేశాడా యువ కుడు. ఫలితంగా తల్లి ప్రాణాలు కోల్పోయింది. దీంతో తన వల్లే తల్లి చనిపోయిందంటూ సదరు యువకుడు గుండెలవిసేలా రోదిస్తు న్నారు. మధ్య ప్రదేశ్‌లోని భోపాల్ గంగా నగర్ మురికి వాడ ప్రాంతానికి చెందిన 48 ఏళ్ల మంగళ బామ్నేరేకు భర్తతో పాటు కుమారుడు ఉమేష్ బామ్నేరే ఉన్నాడు. అయితే 32 ఏళ్ల వయసు కల్గిన ఇతడు ప్రస్తుతం స్క్రాప్ డీలర్‌గా పని చేస్తున్నాడు. ఫిబ్రవరి 28వ తేదీ రోజు మంగళ బామ్నేరేకు పక్షవా తం సోకింది. అయితే పక్కింట్లో ఉన్న పలువురు కిరోసిన్ తాగిస్తే పక్షవాతం నయం అవుతుందని చెప్పగా.. దాన్ని నమ్మాడు ఉమేష్ బామ్నేరే. వెంటనే తన తల్లికి కిరోసిన్ తాగించాడు. దీంతో మంగళ పరిస్థితి విషమించింది. విషయం గుర్తించిన ఉమేష్ వెంటనే తల్లిని స్థానికంగా ఉన్న గౌతమ్ నగర్‌లోని నారియలే?డలోని ఆస్పత్రికి తరలించాడు. కానీ ఆమె పరిస్థితి మరింత విషమించడంతో అక్కడి వైద్యులు మంగళను ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. దీంతో తల్లిని కాపాడుకునేందుకు ఉమేష్ వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లాడు. అయితే సదరు మహిల కిరోసిన్ తాగడం వల్లే ఆమె పరిస్థితి క్షీణించినట్లు గుర్తించిన వైద్యులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన రంగంలోకి దిగిన కమలా నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మంగళ వద్దకు వెళ్లి వాంగ్మూలం తీసుకోగా.. తన కుమారుడు ఉమేష్‌యే కిరోసిన్ తాగించినట్లు చెప్పింది. ఆపై ఉమేష్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా.. పక్షవాతం సోకిన వారికి కిరోసిన్ తాగిస్తే నయం అవుతుందని తనకు కొందరు చెప్పారని.. అందుకే తల్లికి కొంచెం కిరోసిన్ తాగించినట్లు వివరించాడు.



# ఆ 'గుండె' వందేళ్లు బతకాలి..

మహేష్ బాబు.. ఆ పేరులోనే ఏదో వైబ్రేషన్, తెలియని మ్యాజిక్ ఉంది. హాలీవుడ్ హీరోలను తలదన్నే హ్యాండ్సమ్ లుక్స్ తో, పర్ఫెక్ట్ ఫిజిక్ తో కనిపించే మహేష్.. ఏజ్ అనేది జస్ట్ నంబర్ మాత్రమే అని నిరూపిస్తున్నారు. ఏళ్లు గడిచే కొద్దీ మరింత అందంగా మారిపోతున్న మహేష్.. నేటితో మరో ఏడాది పూర్తి చేసుకొని 50వ వసంతంలోకి అడుగుపెట్టారు. బాక్సాఫీస్ దగ్గర సరిలేరు నీకెవ్వరు అనిపించుకున్న మహేష్.. కెరీర్ ప్రారంభం నుంచీ వైవిధ్యమైన సినిమాల్లో నటిస్తూ వస్తున్నారు. అందంలోనే కాదు, నటనలోనూ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. కేవలం నటుడిగానే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలతో తన మంచి మనసుని చాటుకొని రియల్ హీరోగా కొనియాడబడుతున్నారు. ఈరోజు (ఆగస్టు 9) మహేష్ బాబు తన 50వ గోల్డెన్ ఇయర్ ను సెలబ్రేట్ చేసుకుంటున్నారు.

నటశేఖర కృష్ణ, ఇందిరా దేవి దంపతులకు 1975 ఆగస్టు 9వ తేదీన మద్రాస్‌లో జన్మించాడు ఘట్టమనేని మహేష్ బాబు. అతనికి రమేష్ బాబు అనే సోదరుడితో పాటుగా.. పద్మావతి, మంజుల, ప్రియదర్శిని అనే ముగ్గురు సోదరీమణులు కూడా ఉన్నారు. తండ్రి హీరో కావడంతో చిన్నతనం నుంచే షూటింగులకు వెళ్తూ, సినీ వాతావరణానికి అలవాటు పడిపోయారు. 4 ఏళ్ల వయసులో తన అన్న రమేష్ బాబుతో కలిసి 'నీడ' (1979) అనే చిత్రంతో తొలిసారిగా వెండితెరపై కనిపించారు మహేష్. ఆ తర్వాత 'పోరాటం' (1983) సినిమాతో పూర్తి స్థాయి బాలనటుడిగా సినీరంగ ప్రవేశం చేశారు. ఫస్ట్ మూవీ అయినప్పటికీ ఎలాంటి బెరుకు లేకుండా కెమెరా ముందు నటించి శభాష్ అనిపించుకున్నాడు.

కృష్ణ హీరోగా నటించిన అనేక సినిమాలలో మహేష్ బాబు ఆర్టిస్టుగా నటించారు. 'శంఖారావం' 'బజారు రౌడీ', 'ముగ్గురు కొడుకులు', 'కొడుకు దిద్దిన కాపురం', 'అన్న తమ్ముడు', 'గూఢచారి 117', 'బాలచంద్రుడు' వంటి చిత్రాలలో బాల నటుడిగా అలరించారు. ఆ ఏజ్ లోనే డూప్ లేకుండా ఫైట్స్ చేసి అందరినీ అవాక్కయ్యేలా చేశారు. అయితే చదువుల మీద దృష్టి పెట్టాలనే ఉద్దేశంతో కృష్ణ తన కుమారుడిని కొనేళ్లపాటు నటనకు దూరంగా ఉన్నాడు. 24 ఏళ్ల వయసులో 'రాజకుమారుడు' (1999) చిత్రంతో హీరోగా తిరిగొచ్చారు.

'రాజకుమారుడు' చిత్రంతో హీరోగా పరిచయమైన మహేష్ బాబు.. డెబ్యూతోనే విమర్శకుల ప్రశంసలతో పాటుగా, బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ సాధించారు. యాక్టింగ్ లో, స్క్రీన్ ప్రెజెన్స్ లో తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు. అమ్మాయిల కలల రాకుమారుడిగా మారిపోయారు. అంతేకాదు ఉత్తమ తొలి చిత్రం హీరోగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది అవార్డును అందుకున్నారు. అప్పటినుంచి మహేష్ కు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. సినిమా సినిమాకి తన స్టార్ డామ్ ను, ఫ్యాన్ ఫాలోయింగ్ ను పెంచుకుంటూ వచ్చారు. అనతి కాలంలోనే టాలీవుడ్ టాప్ హీరోలలో ఒకరిగా నిలిచారు.

కృష్ణ అనే బ్రాండ్‌తో ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటికీ, తనకంటూ, తనకంటూ సపరేట్ బ్రాండ్ క్రియేట్ చేసుకోడానికి మహేష్ ఎక్కువ టైమ్ తీసుకోలేదు. తన సినిమాలతో బాక్సాఫీస్ రికార్డులను తిరగరాయడమే కాదు, ఎవరికీ సాధ్యం కాని ఎన్నో అవార్డులు అందుకున్నారు. మొదట్లో 'ప్రిన్స్'గా, ఆ తర్వాత 'సూపర్ స్టార్'గా తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తనకంటూ ఓ పేజీని లిఖించుకున్నారు మహేష్. పాన్ ఇండియా సినిమా చేయకుండానే నేషనల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నారు.





# రామలక్ష్మితో ఐటెం సాంగ్..

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న రూరల్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది'పై మరో ఆసక్తికర వార్త వెలువడుతోంది. ఈ చిత్రంలో అదిరిపోయే రేంజులో ఐటమ్ సాంగ్ ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. ఈ సాంగ్‌లో శ్రీలీల అందాలు ఆరబోయనుందని ఇప్పటివరకు టాక్ రాగా.. తాజాగా సమంత పేరు వినిపిస్తోంది. 'పుష్ప'లో ఆమె చేసిన ఊ అంటావా మావా.. ఊఊ అంటావా అనే సాంగ్‌కి మించి ఇందులో అదిరిపోయేలా ప్లాన్ చేస్తున్నాడట.

'ఉప్పెన'తో తొలి సినిమాతోనే బ్లాక్‌బస్టర్ అందుకున్న సుకుమార్ శిష్యుడు సానా బుచ్చిబాబు దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ , అందాల తార జాన్వీ కపూర్ జంటగా తెరకెక్కుతోన్న చిత్రం ' పెద్ది '. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెకుక్కుతోన్న ఈ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, గ్లింప్స్‌కి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఇందులో రామ్‌చరణ్ లుక్... 'రంగస్థలం'లో చిట్టిబాబును గుర్తుకుతెచ్చేలా ఉండటంతో చరణ్ ఈసారి బ్లాక్‌బస్టర్ కొట్టనున్నాడంటూ మెగా ఫ్యాన్స్ అప్పుడే అంచనాలు పెంచేస్తున్నారు.

ఇక 'రంగస్థలం'లో జిగేల్ రాణి సాంగ్ ఎంత ఫేమస్ అయిందో అందరికీ తెలిసిందే. డీఎస్పీ ట్యూన్, పూజా హెగ్డే అందాలు, చరణ్ స్టెప్పులు ఆ సాంగ్‌ని మరో స్థాయికి తీసుకెళ్లాయి. ఇప్పుడు 'పెద్ది'లో అంతకుమించి ఓ మాస్ ఐటెమ్ సాంగ్‌ని ప్లాన్ చేశాడట బుచ్చిబాబు. ఇందులో చరణ్‌తో కలిసి శ్రీలీల ఆడిపాటనుందని కొద్దిరోజులుగా టాక్ వినిపిస్తోంది. అయితే దీనిపై యూనిట్ నుంచి ఎలాంటి రియాక్షన్ లేదు. తాజాగా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం 'పెద్ది'లో సమంత తో ఐటెమ్ సాంగ్ ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. 'రంగస్థలం'లో రామలక్ష్మితో అటు అభినయం, ఇటు అందాలతో అలరించిన సమంత ఆ తర్వాత 'పుష్ప'లో ఊ అంటావా మావా.. ఐటెమ్ సాంగ్‌లో ఇరగదీసిన సంగతి తెలిసిందే.

ఇప్పుడు 'పెద్ది'లోనూ ఆమెతో స్పెషల్ సాంగ్ చేయిస్తే బాగుంటుందని బుచ్చిబాబు అనుకుంటున్నాడట.

'రంగస్థలం' రామ్‌చరణ్ సరసన రామలక్ష్మిగా నటించిన సమంత.. ఇప్పుడు 'పెద్ది'లో ఆయన పక్కన ఐటెమ్ గర్ల్‌గా స్టెప్పులు వేయనుందని తెలిసి మెగా ఫ్యాన్స్ ఖుషీ అయిపోతున్నారు. ఈ నేపథ్యంలోనే 'పుష్ప'కి మించి ఐటెమ్ సాంగ్ ఉండేలా బుచ్చిబాబు ప్లాన్ చేస్తున్నాడట. అయితే ఇందులో ఎంత నిజముందన్నది తెలియాల్సి ఉంది. ఇటీవల కాలంతో మేకర్స్ ప్రకటించకుండానే పెద్ద సినిమాలకు సంబంధించి అనేక రూమర్స్ క్రియేట్ అవుతున్నాయి. ముఖ్యంగా సోషల్‌మీడియాలో రోజుకొక రూమర్ హల్‌చల్ చేస్తోంది. దీంతో మేకర్స్‌కి తప్పనిసరిగా ఏదొక అప్‌డేట్ ఇవ్వాల్సిన పరిస్థితి క్రియేట్ అవుతోంది. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ ఏర్పాటు చేసిన ఆమె ఇటీవలే 'శుభం' అనే సినిమా నిర్మించింది. సీరియల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ హారర్ మూవీని థియేటర్లతోనే కాకుండా ఓటీటీలోనూ ప్రేక్షకులు బాగానే ఆదరించారు. ప్రస్తుతం ఆమె నిర్మాతగా 'మా ఇంటి బంగారం' అనే మరో చిత్రాన్ని నిర్మిస్తూనే అందులో నటిస్తోంది. హిందీలో 'రక్త బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్‌లోనూ నటిస్తోంది.



# ఎయిర్‌పోర్టులో చేదు అనుభవం

మెగా ఫ్యామిలీ నుంచి 'గంగోత్రి' మూవీతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు అల్లు అర్జున్ . ఆ తర్వాత ఎన్నో చిత్రాలతో ఫ్యాన్స్‌ని మెప్పిస్తూ స్టైలిష్ స్టార్, ఐకాన్ స్టార్‌గా గుర్తింపు పొందాడు 'పుష్ప'తో పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగిన ఆయన.. 'పుష్ప 2'తో ప్రభంజనం సృష్టించాడు. బన్నీ అంటే ఇప్పుడు నేషనల్ కాదు ఇంటర్నేషనల్ స్టార్. మనదేశంలోనే కాదు విదేశాల్లోనూ ఆయన ఎక్కడికెళ్లినా జనాలు గుర్తుపట్టేస్తారు. అంత క్రేజ్ సంపాదించుకు న్న అల్లు అర్జున్‌కి ముంబయి ఎయిర్‌పోర్టు చేదు అనుభవం ఎదురైంది. ఈ మధ్యకాలంలో సెలబ్రెటీలు ఎక్కడ కనిపించి నా ఫ్యాన్స్ అత్యుత్సాహంగా ప్రవర్తిస్తున్నారు. ఫోటోలు, సెల్ఫీల కోసం వారిని ఇబ్బంది పెడుతున్నారు. చివరికి ఎయిర్‌పోర్టులోనూ వారికి ప్రైవసీ ఉండటం లేదు. దీంతో చాలామంది విమాన ప్రయాణలు చేసేటప్పుడు ఎవరూ తమని గుర్తుపట్టకుండా మాస్కులు వేసుకుని మొహాన్ని కవర్ చేసుకుంటున్నారు. ఈ కోవలోనే అల్లు అర్జున్ కూడా ముంబయి ఎయిర్‌పోర్టుకి వెళ్లినప్పుడు మాస్క్ ధరించారు. చెకింగ్ దగ్గర సెక్యూరిటీ సిబ్బంది ఆయన్ని గుర్తుపట్టకపోవడంతో మాస్క్ తీయాలని ఆదేశించారు. దీంతో బన్నీ భద్రతా సిబ్బంది తనకి ఏదో చెప్పబోగా సెక్యూరిటీ పర్సన్ వినిపించుకోలేదు. దీంతో బన్నీ కూలింగ్ గ్లాస్ తీసినా ఆయన గుర్తుపట్టకపోవడంతో మాస్క్ కూడా తీసి చూపించాడు. ఆ తర్వాతే ఆయన్ని లోనికి అనుమతించారు. ఈ వీడియో సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఎయిర్‌పోర్టు మొహం కప్పుకుని వెళ్తుంటే సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకోవడంలో తప్పులేదని, అయినా బన్నీకి ఎయిర్‌పోర్ట్ రూల్స్ తెలియవా అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. సెక్యూరిటీ సిబ్బంది చేసిన దాంట్లో ఎలాంటి తప్పులేదని, ఆయన విధులు నిర్వర్తించాడని కొనియాడుతు న్నారు. మరికొందరేమో ఎయిర్‌పోర్టు రూల్స్ తెలుసు కాబట్టే అల్లు అర్జున్ తన మాస్క్ తీసి మొహం చూపించాడని అంటున్నారు. మొత్తానికి ఈ వీడియా సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు రకరకా కామెంట్లు చేస్తున్నారు.

# బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్

శ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా రూపొందిన యానిమేషన్ చిత్రం 'మహావతార్ నరసింహ' బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే రూ.175 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. శనివారం ఒక్కరోజే రూ.25 కోట్లు కలెక్ట్ చేసి రికార్డు సృష్టించింది. యానిమేటెడ్ సినిమాల్లో అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా నిలిచింది. హిందీలో రూ.104 కోట్లు రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ సినిమాను హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మించగా, అల్లు అరవింద్ తెలుగులో విడుదల చేశారు. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తున్న సినిమా 'మహావతార్ నరసింహ'.

శ్రీ మహావిష్ణువు నరసింహావతారం ఆధారంగా ప్రహ్లాదుడి కథతో రూపొందించిన యానిమేషన్ మూవీ ఇది. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా, అశ్విన్ కుమార్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది. జులై 25న పథియేటర్లలో రిలీజైన ఈ సినిమా.. హిస్టరీ తిరగరాస్తోంది. ఎవరూ ఊహించని రేంజ్ లో భారీ వసూళ్లను రాబడుతోంది. తాజాగా మరో మైలురాయి మార్క్ అందుకుంది.

'మహావతార్ నరసింహ' సినిమా ఇప్పటికే రూ.100 కోట్లు, రూ. 150 కోట్ల క్లబ్ లో చేరిన సంగతి తెలిసిందే. అయితే శనివారం (ఆగస్టు 9) ఒక్కరోజే ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర రూ.25 కోట్లు కలెక్షన్స్ రాబట్టినట్లుగా తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకూ రూ. 175 కోట్లకు పైగా వసూళ్లతో దూసుకుపోతోందని మేకర్స్ ప్రకటించారు. కలెక్షన్ పోస్టర్ ను సోషల్ మీడియాలో పంచుకున్నారు. "మహావతార్ నరసింహ దివ్య గాథ బాక్సాఫీస్ వద్ద చరిత్రను తిరగరాస్తోంది. ఆ గర్జన అన్‌స్టాపబుల్" అని చిత్ర బృందం పేర్కొంది.





# బాలకృష్ణతో శ్రీను వైట్ల

యాక్షన్, కామెడీ చిత్రాలకు ప్రత్యేక శైలిని అందించిన దర్శకుడు శ్రీను వైట్ల, టాలీవుడ్ టాప్ హీరోలతో అనేక హిట్ సినిమాలు అందించారు. అయితే బాలకృష్ణతో ఇప్పటివరకు సినిమా చేయకపోవడానికి గల కారణం గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. బాలకృష్ణపై తనకు అభిమానముందని, ఒకసారి ఆయనతో సినిమా చేయాల్సి ఉన్నా ఆ ప్రాజెక్ట్ సాకారం కాలేదని తెలిపారు. భవిష్యత్తులో తప్పకుండా బాలకృష్ణతో సినిమా చేస్తానని స్పష్టం చేశారు. బాలకృష్ణ నటించిన 'ప్రాణానికి ప్రాణం' సినిమాతోనే అప్రెంటీస్‌గా తన సినీ ప్రయాణం ప్రారంభమైన విషయాన్ని స్మరించుకున్నారు.

ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ డైరెక్టర్‌గా ఓ వెలుగు వెలిగాడు శ్రీను వైట్ల . 1972లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం సమీపంలోని కందులపాలెం అనే కుగ్రామంలో జన్మించిన శ్రీను వైట్ల 'నీకోసం' చిత్రంతో డైరెక్టర్‌గా మారారు. రవితేజ, మహేశ్వరి జంటగా తెరకెక్కిన ఈ చిత్రం ఓ మోస్తరు హిట్ అందించినా శ్రీను వైట్లకి మాత్రం మంచి పేరు తీసుకొచ్చింది. ఆ తర్వాత 'ఆనందం'తో ఆయనకు మంచి బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత సొంతం, వెంకీ, అందరివాడు, ఢీ, దుబాయ్ శ్రీను, రెడీ, కింగ్, దూకుడు, బాద్‌షా, ఆగడు, బ్రూస్‌లీ, మిస్టర్, అమర్ అక్బర్ ఆంటోనీ, విశ్వం.. వంటి చిత్రాలు తెరకెక్కించాడు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాల్లో వెంకీ, దుబాయ్ శ్రీను, ఆగడు, ఢీ, రెడీ చిత్రాలు బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్నాయి. అయితే వరుస పరాజయాలతో ఆయన్ని పట్టించుకునేవారే లేకుండా పోయారు.

తన పాతికేళ్ల కెరీర్లో చిరంజీవి, నాగార్జున వంటి సీనియర్ హీరోలతో సినిమాలు సినిమాలు చేసిన శ్రీను వైట్ల నట సింహం నందమూరి బాలకృష్ణతో ఒక్క సినిమా కూడా చేయలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయనకు ఇదే ప్రశ్న ఎదురుకాగా ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ' బాలకృష్ణ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన నటించిన 'ప్రాణానికి ప్రాణం' చిత్రంతోనే నేను అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలో అడుగుపెట్టాను. ఆయనతో సినిమా చేసే అవకాశం వచ్చినా కొన్ని కారణాల వల్ల అది ముందుకు వెళ్లలేదు. భవిష్యత్తులో బాలకృష్ణతో తప్పకుండా సినిమా చేస్తాను' అని చెప్పుకొచ్చారు శ్రీను వైట్ల.

# కూలీ ఫీవర్

సూపర్‌స్టార్ రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రస్థానం, 'కూలీ' మూవీ విడుదల సందర్భంగా అభిమానులు ఉత్సాహంగా వేడుకలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో యుఎన్ఓ ఆక్వా సంస్థ ఆగస్ట 14న ఉద్యోగులకు సెలవు ప్రకటించింది. అంతేకాదు ప్రతి ఉద్యోగికి ఉచిత సినిమా టికెట్లు అందజేయడంతో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా స్వీట్స్ పంచనుంది. ఓల్డేజ్ హెూమ్స్, అనాథాశ్రమాల్లోనూ స్వీట్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపింది. రజనీకాంత్ 50వ సిల్వర్ జూబ్లీ వేడుకలను గుర్తిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. సూపర్‌స్టార్ రజనీకాంత్, లోకేష్ కనగరాజ్ కాంబినేషన్లో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ ' కూలీ ' విడుదలకు సిద్ధమవుతోంది. సన్ పిక్చర్స్ బ్యానర్ భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున, అమీర్‌ఖాన్, ఉపేంద్ర, సత్యరాజ్, శ్రుతిహాసన్ తదితర స్టార్ కీలక పాత్రల్లో నటించారు. పాన్ ఇండియా రేంజులో విడుదల కాబోతున్న ఈ చిత్రంపై సౌత్ నుంచి నార్త్ వరకు భారీ హైప్ క్రియేట్ అయింది. అదేరోజు 'వార్ 2' చిత్రం రిలీజ్ కానుండగా రెండింటిలో ఏది విన్నర్ అవుతుందన్నది ఆసక్తిగా మారింది.

రజినీకాంత్ సినిమా రిలీజ్ అయితే సెలబ్రేషన్స్ ఏం రేంజులో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పైగా ఈ ఏడాదితో రజినీ 50 ఏళ్ల సినీ కెరీర్ పూర్తి చేసుకోవడంతో అభిమానుల సంబరాలు అంబరాన్నంటుతున్నాయి. మరో నాలుగు రోజుల్లో 'కూలీ' థియేటర్లలోకి రాబోతుండగా తమిళనాడు వ్యాప్తంగా తలైవా ఫ్యాన్స్ సెలబ్రేషన్స్ మొదలుపెట్టేశారు. ఈ సినిమా ప్రదర్శించే థియేటర్లను



సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. తొలిరోజే సినిమా చూడాలన్న కోరికగా అడ్వాన్స్ బుకింగ్స్‌తో దుమ్మురేపుతున్నారు. రజినీకాంత్ సినిమా రిలీజ్ సందర్భాన్ని ఫ్యాన్స్ అంతా ఓ పండగలా నిర్వహిస్తుంటే ఇందులో కొన్ని కంపెనీలు కూడా భాగస్వాములు అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని కంపెనీలు ఆగస్టు 14న హాలిడేగా ప్రకటించాయి.

అయితే యూఎన్ఓ అక్వా అనే సంస్థ మరింత ముందడుగు వేసి ఉద్యోగులకు అదిరిపోయే బొనాంజా ప్రకటించారు. 'కూలీ' విడుదల సందర్భంగా ఆగస్టు 14న కంపెనీ ఉద్యోగులందరికీ సెలవు ప్రకటించడంతో పాటు ఫ్రీ టిక్కెట్లు ఆఫర్ చేస్తోంది. అంతేకాదు ఆ రోజు వృద్ధాశ్రమాలు, అనాథ శరణాలయాల్లో స్వీట్లు పంచాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆ సంస్థ అధికారిక లెటర్ విడుదల చేసింది. ఈ ఆఫర్ చెన్నైతో పాటు బెంగళూరు, తిరుచ్చి, తిరునెల్వేలి, చెంగల్పట్టు, మట్టుతావని, అలపాలయం తదితర బ్రాంచిల్లోని ఉద్యోగులకు కూడా వర్తిస్తుందని సదరు కంపెనీ స్పష్టం చేసింది. 'కూలీ' చిత్రం విడుదలతో పాటు సూపర్‌స్టార్ రజినీకాంత్ 50 ఏళ్ల సినీ కెరీర్ పూర్తయిన సందర్భంగా తమ ఉద్యోగులకు ఈ ఆఫర్ ప్రకటించినట్లు యూఎన్ఓ ఆక్వా సంస్థ ప్రకటించింది.

'కూలీ'కి లోకేష్ కనగరాజ్ డైరెక్టర్ కావడంతో భారీ హైప్ క్రియేట్ అయింది. గతంలో ఆయన దర్శకత్వం వహించిన ఖైదీ, మాస్టర్, విక్రమ్, లియో చిత్రాలు ఒకదానికొకటి మించి హిట్ కావడంతో తాజా చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. పైగా ఇందులో టాలీవుడ్ నుంచి అక్కినేని నాగార్జున, కన్నడ నుంచి ఉపేంద్ర, బాలీవుడ్ నుంచి అమీర్‌ఖాన్ వంటి స్టార్లు నటిస్తుండటం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,